

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 190 | ఎడిటర్ : బరిగెల శివ | శుక్రవారం 06, జూన్ 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్







డాక్టర్ బరిగెల శివ

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్






# కేయూ అభివృద్ధిలో.. వెన్నుపోటుదారులు!



ఒక్కడు కష్టపడ్డోడు లేడాయే

అధికార పదవులు అంటే ఎగిరి గంతేస్తున్నారు

అధికారుల స్వార్థం అవినీతి సంపాదన కోసమేనా !

50 సంవత్సరాల కాకతీయ విశ్వవిద్యాలయం కళ తప్పింది కన్నీరు పెడుతుంది

వీసి ప్రతాపరెడ్డి వ్యక్తిగతంగా చేసుకుంటున్న అభివృద్ధి మినహా అధికారుల పాత్ర శూన్యం

హాస్టల్స్ అవినీతి కి హద్దులు లేకుండా పోతుంది

భూముల కబ్జాలలో భూ కబ్జాదారులకు అమ్ముడుపోయిన అధికారులు

కలెక్టర్ నివేదికను మాయం చేశారు వీసీని తప్పుతోవ పట్టిస్తున్నారు

ప్రైవేట్ కళాశాలల అనుమతులలో భయంకరమైన అవినీతి దోపిడీ జరుగుతుంది

గతంలో వేసిన కమిటీలన్నీ మాయమైపోయాయి

అవినీతిపరులకు, భూ కబ్జాదారులకు కేయూ అధికారుల పుణ్యమా అని వెసులుబాటు లభిస్తుంది

వీసీ చుట్టూ అవినీతిపరులే..

ఆయిమన్న అధికారి అంటి ముట్టనట్టు ఉంటున్నారు..

డాక్టర్ బరిగెల శివ

**హైద్రాబాద్ (జై భీమ్ డెస్క్) :**

తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమాలకే కాకుండా చరిత్రలు నెలకొల్పడానికి వెన్నుముకలాగా నిలిచిన కాకతీయ విశ్వవిద్యాలయం క్రమక్రమేన వెన్నుపోటుదారుల దాడులతో అవినీతిమయమైపోయి విశ్వవిద్యాలయ మూలాలన్ని క్షీణించిపోతున్నాయని డాక్టర్ బరిగల శివ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారుల స్వార్థ ప్రయోజనాల కోసం అవినీతి సంపాదనను ఉన్నత స్థాయిలో సంపాదించుకోవడం కోసం అధికార పదవులలో ఆరితేరిన ఆధిపత్యాన్ని కొనసాగిస్తూ ఉన్నత భావాలు కలిగిన ఉపకులపతి ఆచార్య ప్రతాపరెడ్డి అడుగడుగునా తప్పుదోవ పట్టిస్తున్నార న్నారు. అధికారులంతా కేయూ పరిపాలనలో సామాన్యుల పాత్రలను పోషిస్తూ పరిపాలనను కుంటూ పట్టించడమే కాకుండా వ్యక్తిగత కక్షలను పెంచి పోషిస్తూ స్వార్థ ప్రయోజనాలను నెరవేర్చుకుంటున్నారని తీవ్రంగా హెచ్చరించారు. నిజాయితీగా ప్రస్తావించాల్సి వస్తే కేయూ వీసి ప్రతాప్ రెడ్డి ఉప కులపతిగా బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి ప్రస్తుత కాలం వరకు వ్యక్తిగతంగా ప్రభుత్వ సహకారంతో నెలకొల్పుకున్న అభివృద్ధి మినహాయిస్తే కేయూలో ఎలాంటి అభివృద్ధి జరుగుతున్నట్లు ఆనవాళ్లు లేవన్నారు. గతంలోని అవినీతి అధికారులంతా వీసీ చుట్టూ వెన్నుపోటుదారుల్లాచేరి నిజాయితీపరులుగా చలామణి అవుతూ వ్యవస్థను వ్యక్తిగత స్వార్థాలకు వాడుకోవడం కోసం వీసీ ప్రతాప్ రెడ్డిని పలు రకాలుగా కాకా పడుతున్నారన్నారు. అధికార పదవుల కోసం రాజకీయ పైరవీలు కొనసాగిస్తూ అధికార కుర్చీలలో నాకంటే నాకంటూ దస్తీలు

- మిగతా 2లో..



# నేడు యాదాద్రికి సిఎం రేవంత్

**హైదరాబాద్,జూన్5(జై భీమ్ న్యూస్):**

యాదాద్రి భువనగిరి జిల్లాలో సీఎం రేవంత్‌రెడ్డి శుక్రవారం పర్యటించనున్నారు. పలు అభివృద్ధి పనులకి శంకుస్థాపన చేయనున్నారు. గంధమల రిజర్వాయర్‌కి , ఇంటిగ్రేటెడ్ స్కూల్‌కి, యాదగిరిగుట్ట వేద పాఠశాలకి శంకుస్థాపన చేస్తారు. యాదగిరిగుట్ట మెడికల్ కాలేజీకి ఫౌండేషన్ స్టోన్ వేయనున్నారు. తుర్కపల్లి పబ్లిక్ మీటింగ్‌లో సంక్షేమ పథకాల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేయనున్నారు. అనంతరం భారీ బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రసగించనున్నారు.



# చెత్త, ముళ్ల పొదల్లో పసికందులను పడేయడం దారుణం

వారికోసం అక్కడక్కడా ఊయలలుఏర్పాటు చేసే యోచన

మహిళా స్వచ్ఛంద సంస్థలతో త్వరలో సమావేశం

మేధోమధన సదస్సులో మంత్రి సీతక్క వెల్లడి

# సౌతాఫ్రికాలో రోడ్డు ప్రమాదం

హైదరాబాద్ యువకుడు దుర్మరణం

వివరాలు 7లో

# ప్రకృతిని కాపాడుకుంటేనే మనుగడ

అదే మనలను కాపాడుతుంది

పర్యావరణ పరిరక్షణకు ప్రజలంతా ముందుకు రావాలి

సిఎం రేవంత్ రెడ్డి పిలుపు

**హైదరాబాద్,జూన్5(జై భీమ్ న్యూస్) :**

ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ముందుకురావాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన సీఎం కార్యాలయం తరఫున ఒక ప్రత్యేక సందేశాన్ని విడుదల చేశారు. ప్రకృతిని మనం కాపాడితే, అదే మనల్ని కాపాడుతుందని సీఎం స్పష్టంగా తెలిపారు. ఈ ఏడాది ప్రపంచ పర్యావరణ దినోత్సవం థీమ్ ప్లాస్టిక్ కాలుష్య నియంత్రణగా ఉన్న నేపథ్యంలో, ప్రజలందరూ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించే దిశగా కృషి చేయాలని, దానికి సంబంధించి ప్రతిజ్ఞ చేయాలని సీఎం కోరారు. సహజ వనరుల సంరక్షణకు ప్రతిసారీ ప్రభుత్వం కట్టు-బడి ఉంటుందని, రాబోయే తరాల కోసం ఈ వనరులను నిలుపుదల చేయాల్సిన బాధ్యత మనందరిపైన ఉందన్నారు. ఈ సందర్భంగా అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ కూడా ఓ ప్రకటనను విడుదల చేశారు. చెట్లను పెంచాలి, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలి. మన ఆరోగ్యం కోసం కాదు, మన భవిష్యత్ తరాల భద్రత కోసమూ పర్యావరణాన్ని కాపాడాలని అంటూ ఆమె పిలుపునిచ్చారు. వర్షాకాలం ప్రారంభమవుతున్న వేళ, రాష్ట్రవ్యాప్తంగా విస్తృతంగా వన మహోత్సవం నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. గత ఏడాది అనుభవాల నేపథ్యంలో, ఈసారి మరింత విస్తృతంగా చెట్ల నాటే కార్యక్రమాలను చేపట్టేందుకు మంత్రి సురేఖ అధికారులకు స్పష్టమైన మార్గనిర్దేశం చేశారు.



# స్థానిక ఎన్నికలకు కేబినేట్ ఆమోదం

నెలాఖరులోగా లేదా జూలైలో స్థానిక ఎన్నికల నిర్వహణ

ఉద్యోగుల డిఎ తదితర డిమాండ్లపై సానుకూలత

ములుగులో పామాయిల్ ఫ్యాక్టరీకి 12 ఎకరాల భూమి


కేబినేట్‌లో పలు అంశాలపై సుదీర్ఘ చర్చలు

వివరాలు 7లో

# ట్రావెల్ బ్యాగులో మహిళ మృతదేహం

కేసును ఛేదించిన పోలీసులు

నేపాల్ యువతిగా గుర్తింపు..హంతకుడూ నేపాలీయుడే



జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా Jai Bheem TV STRUGGLE FOR JUSTICE సామాన్యుడి ఆయుధంగా

# కేయూ అభివృద్ధిలో "వెన్నుపోటుదారులు"

మొదటి పేజీ తరువాయి

వేసుకుంటున్నారన్నారు. గత పది సంవత్సరాలుగా హాస్టల్ అవినీతికి హద్దులు లేకుండా పోతుందని వందలసార్లు వేల సార్లు విద్యార్థులు హెచ్చరిస్తూ ధర్నాలు రాస్తారోకోలు వినతి పత్రాల రూపంలో పలు విధాల నిరసనలు తెలుపుతున్నప్పటికిని సాంకేతిక పరిజ్ఞానవంతమైన అవినీతి మాత్రం ఆకాశమే హద్దుగా కొనసాగుతుందన్నారు. ప్రైవేట్ కళాశాలల అనుమతుల్లో అధికారుల చేతివాటానికి రూపం లేకుండా పోతుంది అన్నారు. విశ్వవిద్యాలయం పరిధిలో కొనసాగుతున్న ప్రైవేటు కళాశాలల లోపాలను అవకాశంగా తీసుకుంటున్న అధికారులు విచ్చలవిడిగా అవినీతి సొమ్ముకు పాల్పడుతూ అక్రమమైన పద్ధతిలో అనుమతులు మంజూరు చేస్తున్నారన్నారు. వాస్తవానికి కేయూ పరిధిలోని కళాశాలల అనుమతులన్నీ వెబ్సైట్లో పొందుపరచాల్సి ఉండగా అధికారుల అవినీతి భాగోతాలు బయటకు రాకూడదని ఏకైక ఉద్దేశంతో వాటిని కనుమరుగు చేస్తున్నారన్నారు. నామమాత్రపు కళాశాల ఆధారాలను చూపిస్తూ ఉన్నతాధికారులను మభ్యపెడుతున్నారన్నారు. 50 సంవత్సరాల కాకతీయ విశ్వవిద్యాలయం కన్నీరు పెట్టుకునే స్థాయికి దిగజార్చిన అధికార పదవుల్లో కొనసాగిన ప్రతి అధికారి ఆస్తుల వివరాలు ప్రభుత్వం పరీక్షిస్తూ ఏసీబీ, విజిలెన్స్ అధికారులచే విచారణ జరిపించాలన్నారు. కేయూలో బిల్డింగ్ డివిజన్ ఆధారంగా భవన నిర్మాణాలలో ఇతరత్రా మరమ్మత్తుల్లో విపరీతమైన అవినీతి కొనసాగుతుందని దానికి ప్రధాన కారణం ఆధారాలను పరిశీలించకుండా అనుమతులు మంజూరు చేస్తున్న అధికారులదే తప్పన్నారు. మొన్నటికి మొన్న సైబర్ నేరాలను తలపించే విధంగా న్యాక్ పనుల కోసం అంటూ కోట్ల రూపాయలను దుబారాగా ఖర్చు చేసిన ఆధారాలు నేటికీ వెలుగులోనికి రాలేదన్నారు. సెల్ఫ్ ఫైనాన్స్, రిజిస్ట్రార్ ఫండ్ అకౌంట్స్ పరీక్షల నియంత్రణ కార్యాలయం అకౌంట్స్ ,ప్రిన్సిపల్ కార్యాలయం, దూరవిద్య కార్యాలయం, ఇంజనీరింగ్స్, ఫార్మసీ కళాశాలల అకౌంట్స్, ఆర్ట్స్ కళాశాలల అకౌంట్స్ అన్నిటినీ పరిశీలించగా ఎంత సొమ్ము రిజిస్ట్రార్ ఫండ్ అకౌంట్ కి జమ చేయబడిందో ఎంత సొమ్ము ఖర్చు చేయబడిందో ప్రతి ఆధారాన్ని యూనివర్సిటీ వెబ్సైట్లో పొందుపరచడమే కాకుండా బహిరంగ చర్చల రూపంలో ఆధారాలను పత్రికా సమావేశంలో నిజనిర్ధాన జరిగించాలన్నారు. అవినీతి అధికారులపై వేయబడిన కమిటీలన్నీ ఒక్కొక్కటిగా మూసి వేయబడుతుండగా లక్షల రూపాయల కోట్ల రూపాయల అవినీతికి పాల్పడిన అధికారులు యదేచ్ఛగా అధికార పదవులలో కొనసాగుతూ అధికారాన్ని ఎంజాయ్ చేస్తున్నారన్నారు. కేయూలో జరుగుతున్న ప్రతి తప్పుడు ఉద్యమం వెనక కచ్చితంగా అవినీతి అక్రమార్కులైన అధికారుల హస్తం పక్కాగా ఉంటుందని మేధావులు అనేకసార్లు హెచ్చరిస్తున్నారన్నారు. విసి ప్రతాప్ రెడ్డి రూసా ఫండ్ ప్రాజెక్ట్ నిర్మాణ కోసం వ్యక్తిగతంగా యూనివర్సిటీలోని ప్రతి విభాగాన్ని ఆయా విభాగాలలో పనిచేస్తున్న ఆచార్య, అధ్యాపకులను వ్యక్తిగతంగా ఇంటర్వ్యూస్ నిర్వహించుకొని పరిశోధన విద్యార్థులకు లబ్ధి చేకూర్చబడే విధంగా ఎనలేని కృషి చేశారన్నారు. సుమారు 31 కోట్ల రూపాయలను ప్రభుత్వాన్ని తెప్పించి ప్రాజెక్టు నిర్మాణాన్ని కొనసాగిస్తున్నరన్నారు. అత్యంత ప్రధాన అంశమైన కాకతీయ విశ్వవిద్యాలయ బ్లాక్ గ్రాంట్లను నూట నలభై ఆరు కోట్లకు పెంచి సుమారు 10 కోట్ల రూపాయలు అదనంగా లబ్ధి చేకూర్చిన ఘనత కేవలం ప్రతాపరెడ్డిదే అన్నారు. కేయూ ప్రతి విభాగంపై అత్యంత సమాచారాన్ని తెలుసుకుంటున్న వీసీ వ్యక్తిగతంగా అభివృద్ధి కోసం పాటుపడుతున్న సందర్భాలలో అవినీతి అక్రమార్కులైన అధికారులు అడ్డు పుల్లలు వేస్తూ అభివృద్ధిని కుంటు పట్టిస్తున్నానన్నారు. మేము లేకపోతే విశ్వవిద్యాయం నడవదనే కోణంలో ఫోజులు కొడుతున్న అవినీతి అధికారులు అక్రమంగా సంపాదించిన, అవినీతి పరంగా సంపాదించిన ఆస్తుల జాబితాలను ప్రభుత్వానికి సమర్పించే సాహసం చేయగలరా అని సూటిగా ప్రశ్నించారు. కాకతీయ విశ్వవిద్యాలయంలో ఆయిమన్న అధికారులు ఒక్కరు ఇద్దరు ఉన్నప్పటికిని కాకతీయ విశ్వవిద్యాలయాన్ని అంటి ముట్టనట్టుగా ఉంటుండడం వల్ల అవినీతి అక్రమార్కులదే నేటికీ హవా కొనసాగుతుందని మండిపడ్డారు. ప్రతి అధికారికి పని మీద కన్నా పదవుల మీదనే మోజు ఎక్కువ ఉన్నట్టు విశ్వవిద్యాలయ చరిత్ర వెల్లడిస్తుందన్నారు. పరిపాలనా భవనంలో సమస్యల పరిష్కార మార్గం కొరకు సిద్ధపరచబడుతున్న ప్రతి ఫైల్ ను వంకర మార్గంలో సిద్దపరుస్తూ, తప్పుడుగా సిద్ధం చేస్తూ విశ్వవిద్యాలయ పరిధిలో పాలకమండలి సమావేశంలో పరిష్కారం కావలసిన ప్రతి సమస్యను ప్రభుత్వం వైపు రాస్తూ ప్రభుత్వం వైపు నెట్టివేస్తూ విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రతాప్ రెడ్డిపై ఒకరిద్దరు అధికారులు ఏర్పడని కక్షను ప్రదర్శిస్తున్నారన్నారు. అన్ని శాఖలలో కుప్పలు కుప్పలుగా అవినీతి పేరుకుపోతుంటే అభివృద్ధి ఎలా సాధ్యపడుతుందని విద్యార్థులు సూటిగా ప్రశ్నిస్తున్నారన్నారు. అవినీతిపరులంతా ఒకరికి మరొకరు సహకరించుకుంటూ ఆస్తుల సంపాదనలో ఆరితేరిన మొనగాల్లుగా చలామణి అవుతూ వ్యవస్థలను కుల్లబోడుస్తున్నారన్నారు. అధికారుల చరిత్ర సంచులు నింపుకోవడానికే సరిపోతుందన్నారు. విశ్వవిద్యాలయాన్ని ఎంతో అభివృద్ధి చేసి 13 జిల్లాలకు తిరుగులేని విద్యను అందించాలని ఉపకులాపతి ప్రతాపరెడ్డి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిలు అత్యంత ప్రాధాన్యతనిస్తూ కావలసిన నిధులను తెప్పించుకొని విశ్వవిద్యాలయాన్ని అభివృద్ధి మార్గంలో నడిపించాలని ప్రయాస పడుతుంటే అవినీతిపరుల ఆగడాల ముందు అభివృద్ధి చిన్నబోయి కూర్చుంటుందన్నారు.

**నో యాక్షన్ నో ప్రొటెక్షన్..**

కాకతీయ విశ్వవిద్యాలయ పరిధిలోని సువిశాలమైన విస్తీర్ణాన్ని కబ్జాలు కొనసాగిస్తున్న భూ కబ్జాదారులకు కేయూ అధికారులు ఎప్పటికప్పుడు అమ్ముడుపోతున్నారన్నారు. జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ ఐఏఎస్ జాయింట్ కలెక్టర్ ఆర్డీవోల సమక్షంలో సాంకేతిక సర్వే నిర్వహించి కబ్జా భూములతో పాటు పూర్తి విస్తీర్ణానికి సంబంధించిన సర్వే నెంబర్ల విస్తీర్ణ సర్వే నివేదికలను కేయూ అధికారులకు సమర్పించి మూడు సంవత్సరాలు గడుస్తున్నప్పటికిని అధికారికంగా కలెక్టరిచ్చిన నివేదికను కేయూ అధికారులు భూకబ్జాదారులకు అమ్ముకొని అత్యంత సొమ్మును సంపాదించారన్నారు. ప్రస్తుతం కబ్జాదారులపై చర్యలు తీసుకోవలసిన అధికారులు వాళ్లకు ఉద్యోగాలిస్తూ పదోన్నతులు కల్పిస్తూ భూముల కబ్జాలలో ప్రత్యక్ష పాత్రలను పోషిస్తున్నారన్నారు ప్రహరీ గోడ నిర్మాణం కోసం చెట్లని నరికించేసి ప్రహరీ గోడ ప్రారంభోత్సవాన్ని తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో శంకుస్థాపన చేయించి ఇంచుమించు 15 నెలలు గడుస్తున్న ఇప్పటివరకు ఐదు ఇటుకలు పెట్టకపోగా ఉన్న భూమిని అంతా కబ్జాదారులు అప్పగిస్తూ కాలయాపన పేరు మీద అధికారులంతా వ్యక్తిగతంగా ఆర్థికపరమైన లాభాలు పొందుతున్నారన్నారు. దినదినానికి భూ కబ్జాదారులకు భూముల కమిటీ సభ్యులు పూర్తిగా సహకరిస్తూ వాళ్లతో సత్సంబంధాలు పెంచుకొని కేయూ భూములలో వ్యాపారాలు చేస్తున్నారన్నారు. ప్రహరీ గోడ ఊసే లేదు కబ్జాదారులపై చర్యలు తీసుకోలేకపోతున్నప్పటికిని యదార్థంగా జిల్లా కలెక్టర్ సమర్పించిన సర్వే నివేదికలను మాయం చేసి గమ్ముకుంటున్న అధికారులపై క్రిమినల్ కేసులు పెట్టి ఉద్యోగాలలో కెళ్ళి తొలగించాలన్నారు. ఐదు సంవత్సరాల భూకబ్జాల కమిటీలలో కాలయాపన మినహా రవ్వంత చర్యలు తీసుకోకపోవడం గమనిస్తుంటే భూ కబ్జాదారులకు భూముల కమిటీ సభ్యులకు డెవలప్మెంట్ అధికారులకు సన్నిహిత సత్సంబంధాలు ఎంత స్థాయికి పెరిగిపోయాయో అర్థమైపోతుందన్నారు. గతంలో ప్రభుత్వంచే వేయబడిన కమిటీ కేయూ భూ రక్షణ భూ పరిరక్షణ కమిటీలో అత్యంత నాణ్యమైన సభ్యులుగా మాజీ పాలక మండల సభ్యులు డాక్టర్ నాగేంద్రబాబు ఆచార్య తాళ్లపల్లి మనోహర్ ఆచార్య చంద్రమౌళి ప్రస్తుత రిజిస్ట్రార్ ఆచార్య రామచంద్రం ప్రధాన కమిటీ సభ్యులుగా ఉండి విలువైన సమాచారాన్ని సేకరించి కబ్జాల వివరాలను నివేదికలో పొందుపరుస్తూ కబ్జాదారులు ఏ విధంగా కబ్జాలు చేశారు కనులకద్దినట్టు నిరూపించినప్పటికిని అట్టి నివేదిక విశ్వవిద్యాలయ అధికారులు పాలకమండలి సమావేశంలో ఆమోదం తెలిపి ఇంచుమించు రెండు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ భూ కబ్జాదారులపై కనీస చర్యలు చేపట్టకపోవడం అధికారులు చేస్తున్న భూవ్యాపారంల భావించాల్సి ఉందన్నారు గతంలో విశ్వవిద్యాలయ అధికారులు ఉన్నత విద్యామండలి కౌన్సిల్ కార్యాలయానికి,తెలంగాణ రాష్ట్ర విద్య కార్యదర్శి కార్యాలయానికి,వరంగల్ పోలీస్ కమిషనర్ కు, టాస్క్ ఫోర్స్ ,అధికారులకు జిల్లా కలెక్టర్కు మునిసిపల్ కమిషనర్ కు కేయూ పోలీస్ స్టేషన్ అధికారులకు భూ కబ్జాదారుల పేర్లను ప్రస్తావిస్తూ కఠినమైన చర్యలు చేపట్టాలని ఆధారాలతో కూడిన లేఖలు రాసినప్పటికిని కొంతమంది పోలీస్ అధికారులు భూకబ్జాదారులతో చేతులు కలిపి సివిల్ నేచర్ లెఖకలుగా పరిగణిస్తూ భూకబ్జాదారులకు నేటికీ సహకరిస్తున్నారే తప్ప చర్యలు తీసుకోవడంలో పూర్తిగా అలసత్వాన్ని ప్రదర్శిస్తూ పోలీస్ ఉన్నతాధికారులకు భూ కబ్జాదారులపై మంచివారని ముద్రను వేయించే విధంగా కేయూ పోలీస్ అధికారులు తీవ్ర ప్రయత్నం చేస్తున్నారన్నారు. 50 పైగా... లీకలు ఇప్పటివరకు పేగు అధికారుల నుండి వివిధ కార్యాలయపు అధికారులకు సంధించినప్పటికిని కఠినమైన చర్యలు తీసుకోవాల్సిన పోలీసు అధికారులు పిటి కేసులు పెట్టకపోవడం వెనకాల చేతులు మారుతున్న విషయమైందో వెలుగులోనికి రావాలని సూటిగా అడిగారు.. పోలీస్ అధికారులే సిఆర్పిఎఫ్ బెటాలియన్ పేరుతో ఎకరాల కొద్ది కేయూ భూమిని కబ్జాలు పెట్టిన తర్వాత భూకబ్జాదారులపై చర్యలు ఎలా తీసుకోగలరు అని తీవ్రంగా విమర్శించారు. కేయూ అధికారుల తీరు పట్ల భూకబ్జాదారులకు సహకరిస్తున్న విషయాలను పరిగణలోకి తీసుకొని విద్యార్థులు విద్యార్థి సంఘాలు, పత్రిక ప్రతినిధులు 20 సంవత్సరాలుగా కేయూ భూముల కోసం రక్షకులుగా పోరాటాలు చేస్తుంటే అధికార మూసుగుని అడ్డం పెట్టుకొని కేయూ అధికారులు నేటికీ భూ కబ్జాదారులకు అమ్ముడు పోతూనే ఉన్నారన్నారు. నిజాయితీ గల అధికారులైతే భూకబ్జాదారులపై కఠినమైన చర్యలు తీసుకొని ఇకనైనా మీ నిజాయితీని ప్రదర్శించండి అంటూ హితవు పలికారు.


"కష్టం మాది కాసులు మీకు పార్ట్ టైం అధ్యాపకుల జీవితాలను నాశనం చేస్తున్న కేయూ అధికారులు." నేటి ప్రత్యేక కథనంలో


# జాతీయస్థాయిలో క్రీడల్లో రాణించాలి

**జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**
**హనుమకొండలోని జేఎన్ఎస్ లో ముగిసిన వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన వేసవి క్రీడా శిక్షణ శిబిరాలలో వివిధ క్రీడాంశాలలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు రానున్న రోజుల్లో జిల్లా రాష్ట్ర జాతీయస్థాయిలో క్రీడల్లో రాణించి మంచి గుర్తింపును పొందాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. గురువారం హనుమకొండలోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో జిల్లా స్థాయిలో నిర్వహించిన వేసవి క్రీడా శిక్షణ శిబిరాల ముగింపు వేడుకలను నిర్వహించారు. వేసవి క్రీడా శిక్షణ శిబిరాల ముగింపు వేడుకలకు ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య హాజరై మాట్లాడుతూ వేసవి క్రీడా శిక్షణ శిబిరాల్లో పాల్గొన్న క్రీడాకారులు భవిష్యత్తులోనూ క్రీడాంశాల్లో ప్రతిభను చాటుతూ కొనసాగాలన్నారు. క్రీడాకారులుగా రాణించడం ద్వారా భవిష్యత్తులో స్పోర్ట్స్ కోటాలో విద్యా, ఉద్యోగ అవకాశాలను సాధించేందుకు ఉపయోగపడుతుందన్నారు. విద్యా ఉద్యోగ అవకాశాలు స్పోర్ట్స్ కోటాలో ఉన్నందున తల్లిదండ్రులు తమ పిల్లలను క్రీడల్లో రాణించే విధంగా ప్రోత్సహించాలన్నారు. హనుమకొండ జిల్లాలో ఇంతకుముందు కంటే ఇప్పుడు ఎక్కువ సంఖ్యలో వివిధ క్రీడాంశాల్లో పాల్గొనడం అభినందనీయమన్నారు. జిల్లా యువజన, క్రీడాధికార సంస్థ, వివిధ క్రీడా అసోసియేషన్లు, తల్లిదండ్రుల ప్రోత్సాహంతో అధిక సంఖ్యలో వేసవి క్రీడా శిక్షణ శిబిరాల్లో పాల్గొన్నారని పేర్కొన్నారు. 36 రోజులపాటు విజయవంతంగా నిర్వహించిన ఈ వేసవి క్రీడా శిక్షణ శిబిరాలలో పాల్గొన్న క్రీడాకారులందరికీ అభినందనలు తెలియజేశారు. ప్రతి చిన్నారి ఏదో ఒక క్రీడాంశాలలో పాల్గొనాలని ఆశాభావం వ్యక్తం చేశారు. వేసవి క్రీడా శిక్షణ శిబిరాలలో కోచ్ లు , రాష్ట్ర జాతీయ స్థాయి క్రీడలలో పాల్గొన్న క్రీడాకారులు క్రీడల ప్రాముఖ్యతను తెలియజేశారని అన్నారు. క్రీడలలో పాల్గొనడం వలన శారీరక దృఢత్వంతో పాటు ప్రస్తుత పరిస్థితుల్లో మానసిక స్థైర్యం, ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు దోహదపడతాయన్నారు. క్రీడలలో పాల్గొనడం ద్వారా వివిధ రకాల నైపుణ్యాలు పెంపొందుతాయని అన్నారు. క్రీడల ద్వారా క్రమశిక్షణ, సమయపాలన, టీం స్పిరిట్, ఏకాగ్రత అలవడతాయన్నారు. తద్వారా బావి జీవితంలో విజయం సాధిస్తారని పేర్కొన్నారు. వేసవి క్రీడా శిక్షణ శిబిరాలతో పాటు జిల్లా యువజన క్రీడాధికార సంస్థ ఆధ్వర్యంలో రెగ్యులర్ గా వివిధ క్రీడాంశాలలో శిక్షణ ఇస్తారని, చిన్నారులకు ఇష్టమైన, ఆసక్తి ఉన్న క్రీడాంశాలలో పాల్గొనే విధంగా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని కోరారు. విద్యతోపాటు క్రీడల్లో తమ పిల్లలను తల్లిదండ్రులు ప్రోత్సహించినట్లయితే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకునే విధంగా తయారవుతారని అన్నారు. ఇటీవల నిర్వహించిన సీఎం క పోటీల్లో మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలో మంచి పేరును తీసుకువచ్చారని అన్నారు. డీఎస్సీ ఆధ్వర్యంలో జిమ్నాస్టిక్ హాల్, ఇండోర్ స్టేడియం, స్విమ్మింగ్ పూల్ మరమ్మతు, అభివృద్ధి పనుల నిమిత్తం రూ. 1.30 కోట్ల నిధులను కేటాయించినట్లు పేర్కొన్నారు. వేసవి క్రీడా శిక్షణా శిబిరాలను సద్వినియోగం చేసుకున్న చిన్నారులు, ప్రోత్సహించిన తల్లిదండ్రులు, క్రీడల్లో రాణించే విధంగా కృషి చేసిన కోచ్ లు, అసోసియేషన్ల ప్రతినిధులకు కలెక్టర్ అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ చైర్మన్ ఎండి అజీజ్ ఖాన్ మాట్లాడుతూ వేసవి క్రీడా శిక్షణ శిబిరాల్లో ఎక్కువమంది పాల్గొనే విధంగా ప్రోత్సహించిన తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేశారు. క్రీడల్లో రాణించే తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు. జిల్లా యువజన క్రీడల అధికారి అశోక్ కుమార్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను నిర్వహించినట్లు పేర్కొన్నారు. జేఎన్ఎస్ స్టేడియం అభివృద్ధి పనులకు జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకున్నారని అన్నారు. అనంతరం వివిధ క్రీడాంశాల్లో ప్రతిభ కనబరిచిన క్రీడా కారులకు బహుమతులు ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఖోఖో అసోసియేషన్ కార్యదర్శి శ్యాం ప్రసాద్, నెట్ బాల్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు లిల్లీ ఫ్లోరెన్స్, వాలీబాల్ అసోసియేషన్ ప్రతినిధులు యాదిరెడ్డి, కోచులు నరేందర్, శ్రీమాన్, ఎండి అఫ్జల్, జీవన్ గౌడ్, వెంకటేశ్వర్లు, రమేష్, దేవిక, విష్ణు, తదితరులు పాల్గొన్నారు.



# మంత్రి కొండా సురేఖకు స్వల్ప అస్వస్థత

**కేబినెట్ భేటీకి వెళుతుండగా ఘటన**

**హైదరాబాద్,జూన్5(జై భీమ్ న్యూస్):**

తెలంగాణ దేవాదాయశ్రాఖ మంత్రి కొండా సురేఖ గురువారం స్వల్ప అస్వస్థతకు గురయ్యారు. సచివాలయంలో మంత్రి కళ్లు తిరిగి పడిపోయారు. ఉదయం నుంచి ఆహారం తీసుకోకపోవడంతో ఆమె పడిపోయారు. ఏమి తినకపోవడంతోనే మంత్రికి షుగర్ లెవెల్స్ పెరిగాయి. వెంటనే మంత్రి సురేఖ వ్యక్తిగత సిబ్బంది అప్రమత్తమయ్యారు. మంత్రి సురేఖకు వ్యక్తిగత సిబ్బంది ఆహారం తెచ్చిఇచ్చారు. ఆహారం తీసుకోవడంతో మళ్లీ తేరుకున్నారు కొండా సురేఖ. కేబినెట్ మావేశానికి వెళుతుండగా ఈ ఘటన జరిగింది. గురువారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన కేబినెట్ సమావేశం జరుగనుంది. ఈ సమావేశంలో పాల్గొనడానికి మంత్రులు వచ్చారు. ఈ క్రమంలోనే కొండా సురేఖ అస్వస్థతకు గురయ్యారు. సచివాలయంలో అస్వస్థతకు గురైన మంత్రి కొండా సురేఖను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు పరామర్శించారు. ఆమె ఆరోగ్యపరిస్థితిపై సీఎం, మంత్రులు వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం సచివాలయంలో కేబినెట్ సమావేశం ప్రారంభమైంది.

# ఏపీ బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీయడమే లక్ష్యం

**పెట్టుడులు రాకూడదన్నది జగన్ ఆలోచన**
**పనిలేకనే వెన్నుపోటు దినమంటూ ఆందోళనలు**
**ఇలాగే చేస్తే 11లో 10 పోతాయని రామ్మోహన్ ఎద్దేవా**

**శ్రీకాకుళం,జూన్5(జై భీమ్ న్యూస్):**

వైకాపా అధినేత జగన్.. ఏపీ బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీయడమే పనిగా పెట్టుకున్నారని కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు విమర్శించారు. వైకాపా ప్రభుత్వం చెయ్యలేని ఎన్నో పనులను కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో చేసి చూపించిందని అన్నారు. శ్రీకాకుళంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఏడాదిలో దురుద్దేశ ఆందోళనలు తప్ప నిర్మాణాత్మక సూచనలు చేశారా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించాలి. పెట్టుడులు రాకూడదన్నది జగన్ ఆలోచనగా ఉందన్నారు. రాష్ట్రానికి జగన్ తీరని ద్రోహం చేశారు. అందుకే ప్రజలు ఆ పార్టీని 11కే పరిమితం చేశారు. జగన్ తీరు మార్చుకోకపోతే 11లో ఈసారి మిగిలేది ఒకటే అని రామ్మోహన్ నాయుడు ఎద్దేవా చేశారు. వెన్నుపోటు- దినోత్సవం కేవలం పనిలేక చేసినట్టుగా ఉందని.. కూటమి ప్రభుత్వంలో ప్రజలు చాలా సంతోషంగా ఉన్నారని కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. ప్రజల కోసం ప్రభుత్వం చాలా కార్యక్రమాలు చేసిందన్నారు. ఏడాది కాలంలో పెన్షన్, అన్నక్యాటీన్, ఉచిత గ్యాస్ సిలిండర్, యువతకి డీఎస్సీ వంటి కార్యక్రమాలు చేసిందన్నారు. కేంద్రప్రభుత్వం సహకారంతో అమరావతి, పోలవరం, రైల్వే జోన్, స్టీల్ ప్లాంట్ వంటి అసలు జరగవు అనుకున్న కార్యక్రమాలు చేసి చూపించామని తెలిపారు. ప్రతిపక్షానికి ఆనాడే ప్రజలు వెన్ను విరిచారని.. అందుకే 11 సీట్లకు రాష్ట్ర ప్రజలు పరిమతం చేశారని విమర్శించారు. చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, మోడీ కలిసి ఒక బ్రాండ్ క్రియేట్ చేశారని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు కొనియాడారు. జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రానికి ఉపయోగపడే పని ఒక్కటి కూడా చెయ్యడం లేదని.. ఆ బ్రాండ్ వాల్యూ తియ్యడానికి వైసీపీ చూస్తోందన్నారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్య ఉద్దేశం రాష్ట్రానికి పెట్టు-బడులు రాకుండా చేయడమే అని ఆరోపించారు. రాష్ట్రంలో శాంతి భద్రతలకు భంగం కలిగిస్తూ.. రాష్ట్రంలో ఏదో జరిగిపోతుందని ప్రజలు అనేకునేలా చేస్తున్నారన్నారు. ఇలానే కొనసాగిస్తే వైఎస్ఆర్సీసీకి రానున్న రోజుల్లో 11లో 10 తీసి ఒక్క సీటుకే పరిమితం చేస్తారని విమర్శించారు. ఇక్కడ జరిగిన ప్రపంచ పర్యావరణ దినోత్సవ కార్యక్రమంలో మంత్రిపాల్గొన్నారు. అలాగే మొక్కలు నాటారు.

# చెత్త, ముళ్ల పొదల్లో పసికందులను పడేయడం దారుణం

**వారికోసం అక్కడక్కడా ఊయలలుఏర్పాటు చేసే యోచన**
**మహిళా స్వచ్ఛంద సంస్థలతో త్వరలో సమావేశం**
**మేధోమధన సదస్సులో మంత్రి సీతక్క వెల్లడి**

**హైదరాబాద్,జూన్5(జై భీమ్ న్యూస్):**

త్వరలో మహిళల హక్కుల మీద పనిచేసే స్వచ్ఛంద సంస్థలతో సమావేశం నిర్వహించి మహిళ భద్రత కోసం పటిష్ట విధానాలను రూపొందిస్తామని మంత్రి సీతక్క తెలిపారు. చాలా చోట్ల ముళ్ళ పొదల్లో, చెత్తకుప్పల్లో అప్పుడే పుట్టిన బిడ్డలను వదిలేసి వెళుతున్నారని.. చీమలు, కుక్కలు, చెత్త, ముండ్ల మధ్య శిశువుల ప్రాణాలు పోతున్నాయన్నారు. దీన్ని నివారించేందుకు వీలున్న చోట ఊయలలను ఏర్పాటు చేస్తామన్నారు. బిడ్డలను పారేయకుండా.. ఆ ఊయలలో వదిలేస్తే వారి బాధ్యతను తామే స్వీకరిస్తామని అన్నారు. మహిళా శిశు సంక్షేమం కోసం ఎన్నో కొత్త ఆలోచనలకు మేధో మధన సదస్సు ప్రాణం పోసిందని మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. రెండు రోజుల పాటు-జరిగిన మేధో మధన సదస్సు ముగింపు సభలో మంత్రి పాల్గొని ప్రసంగించారు. మేధో మధన సదస్సు విజయవంతం అయ్యిందని.. ప్రతీ మూడు నెలలకు ఒకసారి ఇలాంటి సదస్సులు నిర్వహిస్తామని తెలిపారు. జిల్లాల్లో ఇలాంటి సదస్సులు నిర్వహించడం ద్వారా అనుకున్న లక్ష్యాలను చేరుకోవచ్చన్నారు. ఈ సదస్సులో మహిళా శిశు సంక్షేమంపై పనిచేస్తున్న స్వచ్ఛంద సంస్థలు, మేధావులు తమ విలువైన సలహాలు ఇచ్చారని అన్నారు. ÷లంగాణ ఏర్పాటై 10 సంవత్సరాలైనా ఇప్పటికీ బాల్య వివాహ నిరోధక చట్ట రూల్స్‌ను అడాప్ట్ చేసుకోకపోవడం బాధాకరమన్నారు. త్వరలో రూల్స్‌ను అడాప్ట్ చేసుకుంటామని ప్రకటించారు.మహిళా శిశు సంక్షేమం కోసం నిపుణులతో ఒక అడ్వైజరీ కమిటీ నియమిస్తామని చెప్పారు. వారి సలహాలు సూచనలతో శాఖ ద్వారా అందుతున్న సేవలను మరింత పటిష్టపరుస్తామని వెల్లడించారు. బాలికల రక్షణ కోసం బాలికలతో స్నేహ కమిటీలను ఏర్పాటు చేస్తామనన్నారు. స్వీయ రక్షణ టీంలుగా స్నేహ కమిటీలు పనిచేస్తాయని చెప్పుకొచ్చారు. అంగన్వాడీ టీచర్ల ద్వారా అమ్మాయిలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ అవగాహన కల్పిస్తామన్నారు. మహిళ, బాలికల భద్రత మీద పనిచేసే స్వచ్ఛంద సంస్థలను గుర్తించి అంగన్వాడీలను వారితో అనుసంధానం చేస్తామని అన్నారు. బాల్య వివాహాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. గ్రామ సభల్లో, ఇతర ప్రభుత్వ కార్యక్రమాల్లో బాల్య వివాహాల వల్ల జరిగే నష్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని మంత్రి తెలిపారు. ఐసీడీఎస్ పథకాలకు తెలంగాణ ప్రాంతంలోనే బీజం పడిందన్నారు.1972లో మహబూబ్‌నగర్‌లో ఫ్రీడమ్ ఫైటర్ దుర్గాబాయి దేశ్‌ముఖ్ ఐసీడీఎస్ ప్రారంభించారని అన్నారు. ఆ అనుభవాల ఆధారంగానే దేశవ్యాప్తంగా ఇందిరా గాంధీ ఐసీడీఎస్ స్కీంను విస్తరింపజేశారని తెలిపారు. అంగన్వాడీ సేవలకు ఆరాధ్యులుగా దుర్గాబాయి దేశ్‌ముఖ్, ఇందిరా గాంధీ నిలిచారని చెప్పుకొచ్చారు. వారి ఆదర్శంగా అంగన్వాడీ సేవలను ప్రతి ఇంటికి చేర్చాలన్నారు.

# సంపాదకీయం

## పర్యావరణ విధ్వంసం ఆగేదెప్పుడు?

ఏటా జూన్ 5న పర్యావరణ దినోత్సవం జరుపుకుంటున్నా....ప్రయోజనాలు, విధ్వంసాల గురించి చర్చించుకుంటున్నా మార్పు మాత్రం కానరావడం లేదు. ఈ భూమి ఏమైతే మనకేంటి అన్న ధోరణిలో పాలకులు, ప్రజలు ఉన్నారు. ప్రకృతికి మనిషే ప్రథమ శత్రువుగా మారాడు. అదే మనలను విధ్వంసం చేస్తోంది. రకరకాల జబ్బులకు కారణమవుతోంది. అయినా మనలను మనం సంస్కరించుకోలేక పోతున్నాం. దుష్పరిణామాలపై మేల్కోవడం లేదు. సంస్కరించుకుని పయనించలేక పోతున్నాం. ఏటా జూన్5న ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం. ఉపన్యాసాలు ఇవ్వడం,మొక్కలు నాటడంతో పని పూర్తి చేస్తున్నారు. కానీ కార్యాచరణ కానరావడం లేదు. ప్రధానంగా ప్లాస్టిక్ భూతం కలిగిస్తున్న దుష్ఫలితాలపై చర్చించడం లేదు. ప్లాస్టిక్ మన జీవితంలో భగంగా మారింది. దానిని బయటపడేయంతో చేతులు దులుపుకుంటున్నాం. చెట్లను పూర్తిగా నరికేశాం. అసలు అడవులను పూర్తిగా నిర్మూలించాం. కొండలను పిండి చేసి వాటి మనుగడ లేకుండా చేస్తున్నాం. పశువులను కూడా బతకనీయ కుండా మనం ఆహారంగా తీసుకుంటున్నాం. అడవుల నరికివేత వల్ల జంతువులు పూర్తిగా తగ్గిపోయాయి. కొతులు గ్రామాలపై పడి ప్రజలను రక్కుతున్నాయి. పంటలను నాశనం చేస్తున్నాయి. పంటల కోసం విపరీతంగా రసాయన ఎరువులు వాడేస్తున్నాం. ఇవన్నీ మనకు క్యాన్సర్ లాంటి జబ్బులకు కారణం అవుతున్నాయి. ఇవన్నీ తెలిసీ జరుగుతున్న అతిపెద్ద పొరపాట్లు. అయినా మనకు జ్ఞానోదయం కలగడం లేదు. యూరోప్ దేశాల్లో ప్రకృతి పరిరిక్షణకు ప్రాధాన్యం ఇస్తుంటే మనం మాత్రం విధ్వంసం సృష్టిస్తున్నాం. నదులను, చెరువులును మింగేస్తున్నాం. భారీ వర్షాలుకురిసినప్పుడు ఊళ్లకు ఊళ్లు కొట్టుకు పోయాక కానీ మనకు తెలిసి రావడం లేదు. గతేడాది బుడమేరు, ఖమ్మం ఘటనలు ఇంకా మన కళ్లముందే కదలాడుతున్నాయి. ఏటా భారీ వర్షాలు కురిసినా లక్షల క్యూసెక్కుల నీరు సముద్రం పాలు కాక తప్పడంలేదు. ఉత్తరాదిలో ముఖ్యంగా అసోం తదితరరాష్ట్రాల్లో అప్పుడే వరదలు మొదలయ్యాయి. ఇప్పటికే పదుల సంఖ్యలో ప్రజలు మృత్యువాత పడ్డారు. వరదనీరు సముద్రం పాలు కాకుండా నీటిని ఒడిసి పట్టి తరవాతి కాలంలో ఉపయోగించే ప్రణాళికలు ఇంకా రూపుదిద్దుకోవడం లేదు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఈ తరహా ఆలోచనలు చేయక పోవడంతో ఏటా వరదల్లో ప్రజలు మునిగిపోతున్నారు. నదులు ఉప్పొంగినప్పుడు వేలాదిగ్రామాలు వరదల్లో చిక్కుకుంటున్నాయి. ఏటా కృష్ణా,గోదావరి జలాలు సముద్రం పాలు కాక తప్పడంలేదు. వరదల్లో ప్రజల కష్టాలు వర్ణనాతీతంగా ఉన్నా పట్టించుకోలేదు. ఎపి, తెలంగాణలో పలుప్రాంతాలతో పాటు ఉత్తరాదిలో వరదలు ముంచెత్తడం ఆనవాయితీగా మారింది. బీహార్,గుజరాత్,అసోం ,కేరళ తదితర రాష్ట్రాల్లోని అనేక ప్రాంతాలు, పట్టణాలు వరదనీటిలో మునిగి పోతున్నా మేల్కోవడం లేదు. వరదలు వస్తే తక్షణ చర్యలు తీసుకునే అవకాశం లేకుండా పోయింది. నగరాలతో పాటు, సమీప ప్రాంతాల్లో ఉన్నచెరువులను కుంటలను ఆక్రమించుకున్న కారణంగా కుండపోత వర్షంతో లోతట్టు ప్రాంతాలు జలమయమవుతున్నాయి. ప్రకృతి విధ్వంసం వల్ల వాతావరణ విపరీత ధోరణులు కానవస్తున్నాయి. వరదలు పంటలను, ప్రజలను నష్టాలపాల్జేస్తున్నా పట్టించుకోవడం లేదు. ప్రత్యామ్నాయ ప్రణాళికలు లేవు. దేశంలో ఒక ప్రాంతంలో కరువు, మరో ప్రాంతంలో సాధారణ స్థాయి కంటే కొన్ని రెట్ల అధిక వర్షాలు పడటం పర్యావరణ సమస్య తీవ్రతకు సంకేతం. భారీ వర్షాలు, వరదల వలన కలిగే నష్టాలు విషాదకరం. నదీ ప్రవాహాలను సమర్ధవంతంగా నియంత్రించి నీటిని ఒడిసిపట్టే బదులు పర్యావరణ నిబంధనలను ప్రభుత్వమే ఉల్లంఘించి వరదనీటి ప్రవాహాలు అదుపు తప్పేందుకు కారణభూతమవుతోంది. దీర్ఘకాలంలో పర్యావరణానికి చేటు కలిగిస్తున్న మానవ తప్పిదాలు ఊహించని ఉత్పాతాలకు కారణం కావడం మిక్కిలి ఆందోళనకరం. పర్యావరణ, సంస్కృతి, జీవ వైవిధ్యాల పరంగా ప్రాశస్త్యం కలిగిన పశ్చిమ కనుమలు రానురాను ప్రమాద భరితంగా తయారవడానికి దోపిడీతో కూడిన మానవ తప్పిదాలే కారణమని పర్యావరణవేత్తలు నెత్తీనోరూ మొత్తుకుంటున్నారు. గనుల,క్వారీల తవ్వకాలు,అడవుల విధ్వంసం, పట్టణీకరణ, అటవీ భూములను అటవేతర పనులకు మార్పు చేయడం, నదులు, నదీ ప్రవాహ ప్రాంతాలకు అడ్డంగా పక్కా నిర్మాణాల వంటివి పశ్చిమ కనుమలను విధ్వంసం చేస్తున్నాయి. కేరళ, తమిళనాడు, గోవా, కర్నాటక, మహారాష్ట్ర, గుజరాత్ పశ్చిమ కనుమల్లో భాగం. గతేడాది నాటి కేరళ మహోగ్ర వరదలతో సహా ప్రస్తుత జలవిపత్తుల వరకు అన్నీ పడమటి కనుమల్లోనే సంభవిస్తుండటాన్ని బట్టి చూస్తే పర్యావరణవేత్తల ఆందోళనలు వాస్తవిక రూపం దాల్చుతున్నాయని భావించాల్సి ఉంటుంది. 2013లో ఉత్తరాఖండ్‌ను అకస్మిక వరదలు ముంచెత్తినప్పుడు నదులపై ఇబ్బడిముబ్బడిగా నెలకొల్పిన జల విద్యుత్ ప్రాజెక్టులు నదుల ప్రవాహాన్ని ఆటంకపర్చి చుట్టుపక్కనున్న ప్రాంతాలను ముంచెత్తాయని కనుగొన్నారు. కానీ నేటికీ ఎలాంటి ప్రత్యామ్నాయ చర్యలూ చేపట్టలేదు. మళ్లీ ఎప్పుడైనా వరదలొచ్చినప్పుడు మాత్రమే అలాంటి అక్రమాలు చర్చకొస్తాయి. ప్రభుత్వాలకు ఉద్దేశపూర్వక నిర్లక్ష్యం అబ్బినందున ప్రజలకు కష్టనష్టాలు తప్పట్లేదు. మొత్తంగా వరదలకు దేశంలోని దక్షిణ, పశ్చిమ ప్రాంతాలు అతలాకుతలం అవుతున్నాయి. భారీ వర్షాలు, వరదల ఉధృతికి కేరళ, కర్నాటక, మహారాష్ట్ర, గుజరాత్,బీహార్‌లు జలదిగ్బంధంలో చిక్కుకుంటున్నాయి. అత్యధిక వర్షపాతం నమోదయినా నీటి సంరక్షణపై పాలకుల్లో చిత్తశుద్ధి లోపించడంతో పాటు, అమలు చేయాలన్న లక్ష్యం కానరావడం లేదు. ఇటీవల ఆర్థిక నగరం ముంబయి ముంపునకు గురైంది. ఇవన్నీ పర్యావరణ విధ్వంసానికి కారణంగా చూడాలి. వీటిని నిరోధించేలా మన కార్యాచరణ ఉంటే తప్ప భవిష్యత్ ఉత్పాతాలను తట్టుకోలేమని పర్యావరణవేత్తలు ఆందోళన చెందుతున్నారు.

## పర్యావరణహితంగా హైదరాబాద్

**ప్రజల భాగస్వామ్యంతోనే ఇది సాధ్యం**

**హైదరాబాద్,జూన్5(జై భీమ్ న్యూస్):**

హైదరాబాద్ నగరం విశ్వనగరంగా మారాలన్న తపనతో సిఎంరేవంత్ అనేక చర్యలు తీసుకుంటున్నారని ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. మూసీ సుందరీకరణ ఇందులో భాగమేనని అన్నారు. హైదరాబాద్ ఖ్యాతిని పెంచడంతో పాటు, అందమైన నగరంగా తీర్చిదిద్దడం కూడా తమ లక్ష్యంగా ఉందని అన్నారు. ప్రపంచపర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆయన మాట్లాడుతూ, నగర పరిశుభ్రతకు ప్రజలుకూడా తోడ్పాటును ఇవ్వాలన్నారు. మననగరాన్ని మనమే మంచిచేసుకోవాలన్న లక్ష్యం రావాలన్నారు. ప్రజల భాగస్వామ్యం లేకుండా ఏమీ చేయలేమని అన్నారు. ప్రజలు ఇది తమ నగరం అని గుర్తించి ముందుకు సాగాలన్నారు. హైదరాబాద్ నగరం అభివృద్ధి చెందడానికి జరగాల్సిన పని చాలా ఉంది. సాగునీరు, తాగునీరు, అటవీ సంపద, పట్టణాభివృద్ధి, పరిశ్రమల్లో ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. దేశంలోనే హైదరాబాద్ ఉత్తమ నగరంగా ఉందని పలు నివేదికలు వెల్లడిస్తున్నాయి. ఇతర నగరాలతో పోల్చితే హైదరాబాద్ బాగానే ఉంది. ప్రపంచంతో పోల్చితే విశ్వనగరం కావాలంటే అనేక చర్య తీసుకోవాల్సి ఉందన్నారు. నగరంలో పచ్చదనం కోసం చెట్లను నాటి కాపాడాలని అన్నారు.

# నీతి ఆయోగ్ చర్చల ప్రభావం ఎంత?

**ఏటా మొక్కుబడిగా సమావేశాలు**
**సిఎంల అభ్యర్థనలపై చర్యలు శూన్యం**

**న్యూఢిల్లీ,జూన్5(జై భీమ్ న్యూస్):**

ప్రధానమంత్రి మోడీ సమక్షంలో... ఇటీవల జరిగిన నీతి ఆయోగ్ భేటీలో పలు అంశాలపై చర్చ జరగడం అటుంచితే..పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరు కాలేదు. తెలుగు రాష్ట్రాలకు చెందిన సిఎంలు చంద్రబాబు, రేవంత్ రెడ్డిలు హాజరై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చక్కగా ఇచ్చారు. ప్రజాస్వామ్య దేశంలో ప్రజల సంక్షేమం అన్నది ఉమ్మడిగా నిర్ణయించి ముందుకు సాగాల్సి ఉంది. పార్లమెంటులో సమస్యలపై చర్చించడం లేదు. నీతి ఆయోగ్‌లోనూ ప్రధాని ప్రసంగానికే పెద్దపీట వేస్తున్నారు. హాజరైన సిఎంలు ప్రస్తావించిన అంశాలపై చర్చించడం లేదా, తదుపరి చర్యలు కానరావడం లేదు. మొత్తంగా దేశంలో కేంద్రంలో ఏ పార్టీ అధికారం లో ఉన్నా సమావేశాలు, చర్చలు అన్నవి తూతూ మంత్రంగా సాగుతున్నాయి. సమావేశాలు, చర్చలు అమలు చేస్తున్న కార్యక్రమాలు ప్రజల ఇష్టాఇష్టాలతో సంబంధం లేకుండా సాగుతున్నాయి. అనేక సందర్భాల్లో నీతి ఆయోగ్ సమావేశాల్లో అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు వివిధ సమస్యలపై నేరుగానే ప్రశ్నించారు. ఆయా రాష్ట్రాల సమస్యలను దేశం దృష్టికి తీసుకెళ్లారు. అయినా లాభం లేకపోవడంతో ఇక సమావేశాలకు హాజరు కావడం దండగ అన్న భావనలో ఉన్నారు. నీతి ఆయోగ్ ప్రారంభించి సమయంలో కనిపించిన స్ఫూర్తి లోపించింది. నీతి ఆయోగ్ ఏర్పాటు దశలో ప్రధాని మోడీ ఆనాడు చేసిన ప్రకటనకు భిన్నంగా ఈ పదకొండేదేళ్లుగా నీతి తప్పిన ఆయోగ్‌గా అవతరించింది. సహకార సమాఖ్య సూత్రాలకు అనుగుణంగా మొత్తం దేశాన్ని ముందుకు తీసుకెళ్లాలంటే ఆయా రాష్ట్రాలకు తగిన గౌరవం ఇచ్చి వారిని కూడా ఇందులో భాగస్వాములను చేయాల్సి ఉంది. రాష్ట్రాలను కలుపుకుని ముందుకు సాగాల్సిన కేంద్రం ఆ దిశగా పనిచేయడం లేదు. మళ్లీ పాతపద్దతిలోనే సాగుతోంది. నీతి ఆయోగ్ లక్ష్యాలను విస్మరించారు. ఇక్కడ జరిగే చర్చలకు పెద్దగా ప్రాధాన్యం ఉండడం లేదు. ఇదే విషయాన్ని పలువురు సిఎంలు నిర్మొహమాటంగా చెప్పేస్తున్నారు. అంతెందుకు ఒకే పన్ను విధానం అంటూ తీసుకుని వచ్చిన జిఎస్టీని సమర్థించిన ఆయా రాష్ట్రాల సిఎంలే ఇప్పుడు దాని బారినుంచి రక్షించాలని కోరుకుంటున్నారు. వివిధ రంగాలపై అది చూపిస్తున్న చెడు ప్రభావాన్ని విశ్లేషించుకోవాల్సిన కేంద్రం ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తోందే తప్ప ప్రజల కోణంలో ఆలోచించడం లేదు. ప్రజలు అనేక సందర్భాల్లో తమ నిరసనలు వ్యక్తం చేస్తున్నా పట్టించుకోవడం లేదు. బ్యాంకుల్లో దాచుకున్న డబ్బును సొంత అవసరాలకు తీసుకోవ డానికి కూడా ఇబ్బంది పడటాన్ని గ్రామాల్లో ఇప్పటికీ చూస్తున్నాం. నగదు ఉపసంహరణపై ఎన్నో ఆంక్షలు పెట్టారు. ఇలాంటి వాటి వల్ల ప్రజలు ఇబ్బంది పడుతూనే ఉన్నారు. ఆహారధాన్యాల ధరలు పెరుగుతూనే ఉన్నాయి. ఇవన్నీ నీతి ఆయోగ్‌లో చర్చించడం లేదు. పార్లమెంటులో చర్చకు అవకాశం ఉండడం లేదు. మొత్తంగా పాలకులకు అధికారమే తప్ప ప్రజలు కనబడడం లేదు. ఎంపిలు,ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, గవర్నర్ వ్యవస్థ ఇలా ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడం బదులు నానాటికి దిగజారుస్తున్నాయి. ప్రజల డబ్బు నీళ్లప్రాయంగా ఖర్చవుతోంది. రాజకీయాల్లో ఎదుటి పక్షాలను ఢీకొట్టేందుకు తమ తెలివిని ఉపయోగిస్తున్న పాలకులు ప్రజల సమస్యలు పరిష్కరించ డంలో శ్రద్ధ చూపడం లేదు.రాజకీయ సంస్కరణలు రావాలి. పాలకుల తీరులో మార్పు రావాలి. ప్రజాధనం వృధా ఖర్చులకు కళ్లెం పడాలి. ముక్కుపిండి వసూలు చేస్తున్న పన్నులను పాలకుల విసలాలకు ఖర్చు చేసుకుంటున్నారు. ఉమ్మడి ఎపి విడివడ్డ తరవాత జరిగిన ఆర్థిక విద్వంసమే ఇందుకు కారణం. అభివృద్ధి పేరుతో చేసిన అప్పులకు నేతలను బాధ్యులుగా చేస్తే మంచిది. రాజ్యంగం ఏ మేరకు ఎంతవరకు అమలు సాధించామన్నది పాలకులుగా రాజకీయ పార్టీల నేతలు మననం చేసుకోవాలి. అందరికీ సమ న్యాయం అందుతుందా అన్నది చూడాలి. నేలవిడిచి సాము చేసే విధంగా దేశీయంగా ఉత్పత్తులపై దృష్టి పెట్టి స్వయం సమృద్ధి సాధించకుండా దావోస్ లాంటి వేదికలపై పెట్టుబడులకు వెంపర్లాడుతున్న విధానం పోవాలి. దేశీయంగా ఉన్న సాంకేతికతను ఉపయోగించుకుని యువతను స్వయం సమృద్ధికి సన్నద్ధం చేయాలి. వ్యవసాయం, అనుబంధ రంగాలను అభివృద్ధి చేస్తే ఈ దేశం ఇతర దేశాలకు ఆహారధాన్యాలను ఎగుమతి చేయగలదు. సింగపూర్, మలేషియా తదితర చిన్నదేశాలను ఆదర్శగా తీససుకుని ఆయా రాష్ట్రాలు స్వయం సమృద్ధి సాధించే ప్రణాళికలతో సాగాల్సిన అవసరాన్ని గుర్తించాలి. నిరుద్యోగ సమస్య రోజురోజుకు పెరుగుతోంది. ఆరోగ్యం అందని ద్రాక్షగా మారింది. విద్య విలాసవస్తువుగా మారింది. ఇలాంటి అసమనాతలను రూపుమాపేందుకు పాలకులు చిత్తశుద్దితో కృషి చేయడం లేదు. ఈ రంగాలకు కేటాయింపులు పెరగడం లేదు. ఆనాటి పాలకుల దూరదృష్టి లోపం కారణంగా మనకు వారసత్వంగా వచ్చిన సకల అవలక్షణాలు ప్రజలను ఇంకా దరిద్రంలోనే ముంచెత్తుతున్న వేళ పాలకులు గతాన్ని నెమరేసుకుని ముందుకు సాగాల్సిన అవసరం ఉంది. ఆహారధన్యాలను ఇంకా ఎందుకు దిగుమతి చేసుకుంటున్నామో ఆలోచన చేయాలి. రాజకీయ దృక్కోణంలో కాకుండా అభివృద్ధి కోణంలో పాలన చేయాల్సిన విషయాన్ని పాలకులు వంటబట్టించు కోవాల్సి ఉంది. ఐదేళ్లు అధికారంలోకి రాగానే మరో ఐదేళ్లు గద్దెపై ఉండడ మెలా అన్న ఆలోచన చేయడం వల్లనే భారత్ కూడా ఇంకా దారిద్యం, నిరక్షరాస్యత, వసతుల కొరత, ఆహారధాన్యాల కొరతతో అలమటిస్తోంది. ఇదంతా పాలకుల దృష్టి లోపంగా చూడాలి. నిజానికి దేశంలో నల్లధనం, అవినీతి పోవాలంటే రాజకీయ పార్టీల నుంచే ప్రక్షాళన మొదలవ్వాలి. నల్లధనం రూపంలో రాజకీయ పార్టీలు విరాళాలు తీసుకుని ఓటర్లను కొనుగోలు చేయడానికి వాడుతున్నాయి.వ్యాపారులు, పారిశ్రామిక వేత్తలు రాజకీయ పార్టీలకు ఇస్తున్న విరాళాలలో అత్యధిక భాగం నల్లడబ్బు రూపంలోనే ఉంటోంది. ఈ పరిస్థితిని నివారించకుండా ఎన్ని సంస్కరణలు చేసినా ఫలితం ఉండదు. ప్రజలకు అందని నగదు రాజకీయ పార్టీలకు మాత్రం లభిస్తోంది. ఎన్నికల్లో ఆయా పార్టీలు వందల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్న వైనం చూస్తున్నాం. అన్నిరంగాల్లో మనం ముందంజ వేయాల్సిన దశలో ఇంకా దిగుబడులపై ఆధారపడుతూ ఎగుమతుల విషయంలో లక్ష్యం లేకుండా సాగుతున్నాం. మనం చేపట్టిన సంస్కరణలు ఫలితాలు ఇవ్వడం లేదన్న విషయాన్ని గుర్తించడం లేదు. నీతి ఆయోగ్‌ను బలోపేతం చేస్తూ రాష్ట్రాలను విశ్వాసంలోకి తీసుకుని ఉమ్మడిగా ముందుకు సాగాల్సి ఉంది.




## ప్రజారక్షణ ధ్యేయంగా గ్రామాలలో గ్రామసభలు

**ఏర్పాటుచేసిన ఏటూరు నాగారం పోలీసులు**

**జై భీమ్ న్యూస్ /ఏటూర్ నాగారం**



ప్రజా సమస్యల పరిష్కారం. ప్రజారక్షణ ధ్యేయంగా గ్రామాలలో పోలీస్ గ్రామసభలు. నిర్వహిస్తున్నట్లు ఎస్సై తాజుద్దీన్ తెలిపారు. గురువారం మండలంలోని రామన్నగూడెం. రాంనగర్. కోయగూడ ఏలాపూర్.గ్రామాలలో ములుగు జిల్లా ఎస్పీ శబరిష్ ఐపీఎస్ అధికారి. ఎటురూ నాగారం ఏ ఎస్పి శివం ఉపాధ్యాయ ఐపీఎస్ ఆదేశాల మేరకు సీఐ అనుముల శ్రీనివాస్ సూచనల మేరకు. ఎస్సై తాజుద్దీన్ ఆధ్వర్యంలో. గ్రామసభలు నిర్వహించి ప్రజా సమస్యలు తెలుసుకోవడం జరిగింది. గ్రామంలో నెలకొన్న స్మశాన వాటికకు దారి. మురుగు నీటి కాలువలు. ఇతర సమస్యలు మండల అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్నారు. గ్రామాల్లో సమస్యలు తలెత్తితే మధ్యవర్తులను ఆశ్రయించకుండా నేరుగా పోలీసులను సంప్రదించాలని ఎస్సై తాజుద్దీన్ గ్రామ ప్రజలకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శంగా.. తెలంగాణ అభివృద్ధి

**రైతులకు అండగా రేవంత్ సర్కార్**

**కామారెడ్డి,జూన్5(జై భీమ్ న్యూస్):**

ముఖ్యమంత్రి రేంవత్ రెడ్డి అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలతో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచిందని ప్రభుత్వం సలహాదారు, మాజీమంత్రి షబ్బీర్ అలీ అన్నారు. తెలంగాన అభివృద్ధి ఇప్పుడు దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పనితీరు దేశానికి ఆదర్శమని, ఇతర రాష్ట్రాల వారు తెలంగాణను ఆధ్యయనం చేస్తున్నారని తెలిపారు. తెలంగాణలో అందిస్తున్న పథకాలు, ప్రధాని మోదీ సొంత రాష్ట్రం గుజరాత్‌లో ఎందుకు లేవో సమాధానం చెప్పాలన్నారు. గాలి మాటలు చెప్పే వారికి గట్టి సమాధానం ఇవ్వాలని అన్నారు. ప్రజలు ఆలోచించి.. మంచి పనిచేసే వారికి మద్దతుగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పుడు రాష్ట్రంలో నీటి, కరెంట్ కొరత లేదని స్పష్టం చేశారు. రైతు లేనిదే రాజ్యం లేదని, రైతు పంట పండిస్తేనే కడుపునిండా తిని బతుకుతామని, అలాంటి రైతును కాపాడుకోవాలన్నదే సీఎం రేవంత్ రెడ్డి సంకల్పమని షబ్బీర్ అలీ అన్నారు. సాగునీరు, ఉచిత కరెంటు, పంట పెట్టుబడి సాయం, ధాన్యం కొనుగోలు కేంద్రాలతో మద్దతు ధర అందిస్తున్నది తెలంగాణ ప్రభుత్వమని, రైతు సంక్షేమం కోసం కృషి చేస్తున్న ఏకైక సీఎం రేవంత్ వివరించారు. రైతులు పండించిన ధాన్యం కొనుగోలుకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకున్నారని రైతులను బతికించాలనే ఉద్దేశంతో పూర్తిస్థాయిలో ధాన్యాన్ని కొనుగోలు చేసి ఆదుకున్నారని కొనియాడారు.

## గిన్నస్ బుక్ రికార్డు సాధించేలా యోగా

**అమరావతి,జూన్5(జై భీమ్ న్యూస్):**

అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జూన్ 21వ తేదీన ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆధ్వర్యంలో విశాఖపట్నంలో యోగా కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తెలిపారు. ఈ యోగా కార్యక్రమం గిన్నీస్ బుక్ ఆఫ్ రికార్డ్ సాధించాలని ఆకాంక్షించారు. విశాఖపట్నంలోని ఆర్కేబీచ్‌లో 5 లక్షల మందితో యోగా కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయించామని తెలిపారు. 25 లక్షల మందికి యోగా సర్టిఫికెట్లు జారీ అవుతాయని ప్రకటించారు. యోగా అనేది ప్రజలందరి జీవితంలో భాగమైందని.. ప్రజలు ఆరోగ్యవంతులు కావాలని కోరుకున్నారు. ఏపీలో గ్రీన్ కవర్ పెంచటం, గ్రీన్ ఎనర్జీ సాధించటం, సర్క్యులర్ ఎకానమీ, ప్రజల ఆరోగ్యం కోసమే యోగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇదే స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర అని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. ప్లాస్టిక్ కాలుష్యాన్ని నియంత్రించడమే లక్ష్యంగా పనిచేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్ఘాటించారు. ప్లాస్టిక్ మానవాళికి పెనుసవాల్‌గా మారిపోయిందని తెలిపారు. ఆవులు, గేదెలు ప్లాస్టిక్ వ్యర్థాలను తింటు-న్నాయని.. ఆ పాలనే మనం తాగుతున్నామని వివరించారు. ఏనుగులు కూడా ప్లాస్టిక్ తిని అనారోగ్యం పాలవుతున్నాయని చెప్పారు ముఖ్యమంత్రి చంద్రబాబు. ప్రతీ నెలా మూడో శనివారం స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. ప్లాస్టిక్ వ్యర్థాలు ఎక్కడా కనిపించకుండా చేయాలన్నదే తమ లక్ష్యమని చెప్పారు. భూతాపంతో ఉష్ణోగ్రతలు గణనీయంగా పెరిగాయని.. గ్లోబల్ వార్మింగ్ ప్రపంచానికి సవాల్‌గా మారిందని చెప్పుకొచ్చారు. వర్షాలు తగ్గాయి, భూగర్భజలాలు ఇంకిపోతున్నాయి, సాగునీరు తగ్గిపోతోందని అన్నారు. భూగర్భ జలాల్లో ఎ÷-లోరైడ్ పెరిగి అనారోగ్య సమస్యలు వస్తున్నాయని చెప్పారు. ప్రస్తుతం ఏపీలోని 68 నియోజకవర్గాల్లో ఉన్న నగరవనాలను 175 నియోజకవర్గాల్లోనూ ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. రీసైక్లింగ్‌పై ప్రత్యేక పాలసీ తీసుకురావాలని ఉన్నతాధికారులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా రాజధాని అమరావతి ప్రాంతంలోని అనంతవరం గ్రామంలో ఏర్పాటు-చేసిన మొక్కలు నాటే కార్యక్రమంలో డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్‌తోపాటు సీఎం చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. రీసైక్లింగ్ అంశంలో శాఖల మధ్య సమన్వయం అవసరమని పేర్కొన్నారు. రాజధాని అమరావతిలో పచ్చదనం పెంచేందుకు ప్రధాని నరేంద్రమోడీ చేసిన సూచనలు సైతం పరిగణనలోకి తీసుకోవాలని ఈ సందర్భంగా అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. మియావాకీ గార్డెన్ల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలంటూ దిశానిర్దేశం చేశారు. మలేషియా, సింగపూర్, సౌత్ కొరియా, జపాన్, అమెరికాలో మియావాకీ విధానాలపై దృష్టి సారించాలని ఉన్నతాధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు. పంచాయతీ రాజ్, పట్టణాభివృద్ధి, కాలుష్య నియంత్రణ మండలి తదితర శాఖల సమన్వయంతో ప్రతీ 15 రోజులకోసారి రీసైక్లింగ్ విధానంపై తనకు నివేదిక సమర్పించాలని ఆదేశించారు. సైక్లింగ్‌పై మూడు ప్రాంతాల్లో ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేసి.. మొబైల్ వాహనం ద్వారా కళాశాలల విద్యార్థులకు అవగాహన కల్పించాలని ఉన్నతాధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణపై కాలుష్య నియంత్రణ మండలి ఏర్పాటు చేసిన స్టాళ్లను సీఎం చంద్రబాబు నాయుడుతోపాటు- డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ సందర్శించారు. ఈ కార్యక్రమంలో మంత్రి నారాయణతోపాటు- పలువురు మంత్రులు, ఉన్నతాధికారులు హాజరయ్యారు. రోవైపు రాజధాని అమరావతిని కూటమి ప్రభుత్వం అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మిస్తున్న క్రమంలో ఆ ప్రాంతలో 30 శాతం బ్లూ అండ్ గ్రీన్ ఉండేలా నిర్మాణాలను ప్రభుత్వం చేపడుతోంది.

## ప్రపంచ పర్యావరణ దినోత్సవం రోజున జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సైకిల్ ర్యాలీ

**జెండా ఊపి ర్యాలీని ప్రారంభించిన న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్స్ బి.వి. నిర్మలా గీతాంబ, ఎ.పట్టాభి రామారావులు**





**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

జూన్, 05 ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, వరంగల్ ఆధ్వర్యంలో జిల్లా కోర్టు ప్రాంగణం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు సైకిల్ ర్యాలీ ని వరంగల్, హనుమకొండ జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు, న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్స్ బి.వి. నిర్మలా గీతాంబ, ఎ.పట్టాభి రామారావు జెండా ఊపి ప్రారంభించడం జరిగింది. అనంతరం ప్రధాన న్యాయమూర్తులు, అదనపు జిల్లా న్యాయమూర్తులు నారాయణ బాబు, బి.అపర్ణాదేవి, వరంగల్, హనుమకొండ జిల్లాల న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శులు ఎం.సాయి కుమార్, క్షమాదేశ్ పాండే, ఇతర న్యాయమూర్తులు, వరంగల్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ సందీప్, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, సైక్లిస్ట్ తేజా రెడ్డి, కె.ఎం.సి.ఏ.జె.టీం (వావ్ వరంగల్) జిల్లా కోర్టు ప్రాంగణంలో మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ పర్యావరణమును పరిరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ఆరోగ్యకరమైన, పచ్చని వాతావరణం మన భవిష్యత్ తరాలకు అందించాల్సిన అవసరం ఉంది అని తెలిపారు. మొక్కలను కాపాడుకోవడంతో పాటు, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించుకున్నప్పుడు పర్యావరణ కాలుష్యాన్ని కొంతైనా నిర్మూలించుకోగలము. ప్లాస్టిక్ కాలుష్యాన్ని అరికట్టేందుకు అందరం కలిసి నడువాలని కోరారు. అలాగే, పర్యావరణ ప్రాముఖ్యత గురించి, ప్రజలకు అవగాహన పెంచాలని ప్రధాన న్యాయమూర్తులు కోరారు. ఈ కార్యక్రమంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా పాల్గొన్న, సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

## చోరీల నియంత్రణకు కృషి చేయాలి

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**

**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**



వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో చోరీలకు చెక్ పెట్టేందుకు కృషి చేయాలని వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు మేరకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఆపరేషన్స్ మరియు రైమ్స్ విభాగం నూతన అదనపు డీసీపీగా బాధ్యతలు చేపట్టిన బోనాల కిషన్ గురువారం వరంగల్ సీపీని మర్యాదపూర్వకంగా కలుసుకొని మొక్కను అందజేశారు. బోనాల కిషన్ గతంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో వివిధ హెూదాల్లో సమర్ధవంతంగా పనిచేశారు.

## మామునూరు వెటర్నరీ పాలిటెక్నిక్ కళాశాలకు తక్షణమే నోటిఫికేషన్ విడుదల చేయాలి

**ఏ.ఐ.ఎఫ్.డి.ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున**

**వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్**

వరంగల్ కలెక్టర్ కార్యాలయంలో సూపర్డెంట్ చంద్రశేఖర్ కి అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య (ఏ ఐ ఎఫ్ డి ఎస్) ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా గడ్డం నాగార్జున మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 4 కాలెజీలు ఉండగా 3 కాలేజీలకు ఈ నెల 3వ తేదీన అడ్మిషన్ల నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగింది. మామునూరు వెటర్నరీ పాలిటెక్నిక్ కళాశాలకు నోటిఫికేషన్ విడుదల చేయకపోవడం సిగ్గుచేటు. వరంగల్ మామునూరు వెటర్నరీ పాలిటెక్నిక్ కళాశాలకు అన్ని వసతులు మరియు ప్రాక్టికల్స్ కి అన్ని వసతులు ఉన్నా కూడా ఈ కళాశాల ఎత్తివేసే ఆలోచనలో ఉంది కాబట్టే నోటిఫికేషన్ ఇవ్వలేదని వారు అన్నారు. ఈ నోటిఫికేషన్ చూసిన వెంటనే వెటర్నరీ ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి విద్యార్థులు తీవ్ర ఆందోళనకు కాబట్టి వెటర్నరీ పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని రాష్ట్రవ్యాప్తంగా విడుదల చేసిన నోటిఫికేషన్ సవరణ చేసి వరంగల్ మామునూరు వెటర్నరీ పాలిటెక్నిక్ కళాశాలకు తక్షణమే నోటిఫికేషన్ విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య(ఏ.ఐ.ఎఫ్.డి.ఎస్) తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్డిఎస్ రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ మాస్ సావిత్రి జిల్లా నాయకులు పోలబోయిన రాజు, గాదె ప్రణయ్, పరిమళ శశిధర్, బండి అరుణ్, పి. కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.



# ఆరోగ్య కేంద్రాలు ఎప్పుడు పరిశుభ్రంగా ఉండాలి





**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఏ అప్పయ్య**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

జిల్లాలోని అన్ని ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్లు, పట్టణ ఆరోగ్య కేంద్రాలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఎప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని అలాగే ఆవరణలో మొక్కలు పెంచాలని పచ్చదనంకనిపించాలని ,అందుకోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అనుమకొండ డిఎంహెచ్వో డాక్టర్ ఏ అప్పయ్య సూచించారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గురువారం లష్కర్ సింగారం పట్టణ ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆసుపత్రి ఆవరణలో ఆయన మొక్కలను నాటారు. ఆసుపత్రికి వచ్చే పేషెంట్స్ కు ఆసుపత్రి పరిశుభ్రంగా ఆహ్లాదంగా కనిపించాలని అలాగే ఎవరూ ప్లాస్టిక్ వాడొద్దని,పర్యావరణాన్ని పరిరక్షించే విధంగా అవగాహన కలిగించాలన్నారు.మానవ ఆరోగ్యంపై ప్లాస్టిక్ కాలుష్యం వల్ల కలిగే ప్రభావాల గురించి అవగాహన కలిగించాలని పేర్కొన్నారు. జూన్ నెల నుండి వర్షాకాలం ప్రారంభం అవుతున్నందువల్ల పరిసరాల పరిశుభ్రత లోపించడం వల్ల ఎక్కువగా వ్యాపించే మలేరియా డెంగ్యూ మెదడువాపు వంటి వ్యాధుల నివారణ చర్యల గురించి ప్రజల్లో అవగాహన కలిగించాలని అలాగే ప్రతి వారంలో మంగళవారం శు క్రవారం డ్రైడేగ పాటించేలా దాని యొక్క ప్రాముఖ్యతను తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్సిడి ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఇక్తదార్అహ్మద్ స్థానిక వైద్యాధికారి డాక్టర్ రజా హైదర్, హెల్త్ సూపర్వైజర్ ఈ బాబు, విప్లవ కుమార్ హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్ ఫార్మసీ ఆఫీసర్, నర్సింగ్ ఆఫీసర్లు ఏఎన్ఎంలు ఆశాలు పాల్గొన్నారు.

# శాంతియుత వాతవరణంలో బక్రీద్ పండుగను జరుపుకుందాం





**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**

**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో శాంతియుత వాతవరణంలో బక్రీద్ పండుగను జరుపుకుందామని వరంగల్ పోలీస్ కమిషనర్ పిలుపునిచ్చారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో పోలీస్ కమిషనర్ అధ్వర్యంలో గురువారం శాంతి (పీస్) కమిటీ సమావేశాన్ని ఎర్పాటు చేసారు. ట్రై సిటి పరిధిలోని వివిధ మతాలకు చెందిన మత పెద్దలతో పాటు, ప్రభుత్వ అధికారులు పాల్గోన్న ఈ సమావేశంలో ముందుగా వివిధ మత పెద్దలు మాట్లాడుతూ వరంగల్ నగరంలో అన్ని మతాల వారు ఐక్యమత్యంతో ఇతర మతాలను గౌరవిస్తూ పండుగలను జరుపుకుంటామని, పండుగల సందర్భంగా ఎలాంటి సమస్యలు రాకుండా పోలీసులకు పూర్తి సహయ సహకారాన్ని అందిస్తామని తెలియజేసారు. ఈ సందర్బంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ బక్రీద్ పండుగ సందర్బంగా ప్రభుత్వ పరంగా పూర్తి ఏర్పాట్లు చేయడం జరిగిందని, ముఖ్యంగా పోలీస్ బందోబస్తు నిర్వహణకు తీసుకోవాల్సిన కార్యచరణ ప్రణాళికను పోలీస్ అధికారులతో చర్చిండం జరిగిందని. ప్రతి ఏడాది జరిగినట్లే ఈ ఏడాది కూడా ప్రశాంతంగా బక్రీద్ జరుగుకుందాం. కాని ప్రధానం ప్రజలు సామాజిక మాద్యమాల్లో వచ్చే వదంతులను నమ్మద్దొని, ఇలాంటి వదంతులు మీ దృష్టికి వస్తే పోలీసులను సంప్రదించాలని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే రీతిలో ఎవరైన సోషల్ మీడియా వదంతులు ప్రచారం చేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడుతుందని. ఎవరైన చట్టవ్యతిరేకమైన చర్యలకు పాల్పడతున్నట్లుగా సమాచారం వుంటే పోలీసులకు తెలియజేయండి వారిపై చర్యలు తీసుకుంటామని, గతంలో ప్రజల నుండి పిర్యాదుల అధారంగా ఏడాది అలాంటి సమస్యలు రాకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోబడుతుందని పోలీస్ కమిషనర్ తెలిపారు. గ్రేటర్ మున్సిపల్ కమిషనర్ మట్లాడూతు పండుగ వేళ జంతు వ్యర్థాలను తరలించేందుకు ఉదయం నుంచే ఎక్కువ సంఖ్యలో మున్సిపల్ వాహనాలను వినియోగించడం జరుగుతుందని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే తెలిపారు. ఈ సమావేశంలో సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమా, ఈస్ట్జోన్ డిసిపి అంకిత్ కుమార్, ఏసిపిలు జితేందర్ రెడ్డి, నందిరాం నాయక్, ప్రశాంత్ రెడ్డి, కాజీపేట దర్గా పీఠాధిపతి, తెలంగాణ హజ్ కమీటీ చైర్మెన్ ఖుస్రూపాషా, తెలంగాణ ఆర్చక సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు గంగు ఉపేంద్ర శర్మతో పాటు, పశుసంవర్ధక శాఖ జాయింట్ డ్కెరక్టర్,ఇన్స్పెక్టర్లు, మున్సిపల్, రెవెన్యూ అధికారులు పాల్గోన్నారు.

# పరిశోధనకు కేంద్రబిందువు ఊహ జనిత సిద్ధాంతం





**డా. ఏ.హరిప్రసాద్**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

కాకతీయ యూనివర్సిటీ రాజనీతి శాస్త్ర విభాగంలో విభాగ అధిపతి డాక్టర్ సంకినేని వెంకటయ్య ఆధ్వర్యంలో జరిగిన పరిశోధన పద్ధతులు అవగాహన తరగతులలో రాజనీతి శాస్త్రం విశ్రాంతి అధ్యాపకులు డాక్టర్ హరిప్రసాద్ విస్తృత ఉపన్యాసం చేస్తూ సామాజిక శాస్త్ర పరిశోధనకు ఉహ జనిత సిద్ధాంతం అనేది కేంద్ర బిందువుగా ఉంటుందని తెలియజేశారు అతడు చేసే పరిశోధనలో ఫలితం ఏమిటి అనేది ముందే ఊహించుకోవాల్సి ఉంటుంది అతడు ఊహించుకున్నట్లు ఆ ఫలితం తేలవచ్చు లేదా అంచనాలకు అనుకూలంగా ఫలితం లేకున్నా పరిశోధకుడు అప్పుడు బాధపడాల్సిన అవసరం లేదు కానీ పరిశోధన చేసేటప్పుడు ఆ పరిశోధనలు వివిధ అంశాలపై ఆధారపడి ఉంటుంది అవి ఏమిటంటే స్పష్టత ఉండాలి, పరీక్షించదగినదిగా ఉండాలి, నిర్దిష్టంగా ఉండాలి, సిద్ధాంతపురమైన పునాది కలిగి ఉండాలి, పరిశోధన తప్పు కావచ్చు అని సూచించదగినదిగా ఉండాలి. పరిశోధనలో పరిశోధన రూపకల్పన అనేది కీలకంగా పనిచేస్తుంది. ముఖ్యంగా వివరణాత్మక పరిశోధన, విశ్లేషణాత్మక పరిశీలన, మిశ్రమ పద్ధతి పరిశీలన, క్వాంటిటీ మెథడ్, క్వాలిటీ మెథడ్, ఇవే కాకుండా పరిశోధన లో ప్రాథమిక సమాచారం, ద్వితీయ సమాచారం అనేది అతి కీలకంగా ఉంటుంది పరిశోధనలో ప్రశ్నాపత్రం, ఇంటర్వ్యూ, గణాంక పద్ధతులు, గురించి చెబుతూ రీసెర్చ్ డిజైన్ ఎందుకు అవసరం అంటే ఇది పరిశోధన స్పష్టతను పెంచుతుందని, సమయాన్ని వనరులను సరిగా వినియోగించుకునేలా చేస్తుందని, విశ్వసనీయతను కలగచేస్తుంది. పరిశోధన లక్ష్యాలను సులభంగా సాధించడానికి సహకరిస్తుందని అనేక అంశాల మీద వివరంగా తెలియచేశారు. ఈ కార్యక్రమంలో బి వోఎస్ డాక్టర్ గడ్డం కృష్ణయ్య, అధ్యాపకులు డాక్టర్ వడ్లకొండ సత్యనారాయణ, డాక్టర్ వాడపల్లి నాగరాజు, రాజనీతి శాస్త్రంతో పాటు వివిధ విభాగాలకు సంబంధించిన రీసెర్చ్ స్కాలర్స్ పాల్గొన్నారు.

# పింగిళి ప్రభుత్వ కళాశాలలో ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం






**ప్రొఫెసర్ బి. చంద్రమౌళి**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాల (అటానమస్) హనుమకొండలో ఈ నెల 5న ఎన్ఎస్ఎస్ విభాగం, వృక్షశాస్త్ర విభాగం సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి చంద్ర మౌళి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి. చంద్రమౌళి మాట్లాడుతూ 1972లో యునైటెడ్ నేషన్స్ జనరల్ అసెంబ్లీ ద్వారా ప్రపంచ పర్యావరణ దినోత్సవం నిర్వహించుటకు ఏర్పాటు చేయబడింది. 1973 లో మొదటిసారి ప్రపంచ పర్యావరణ దినోత్సవం జరుపుకున్నారు. పర్యావరణాన్ని మరియు ప్రపంచ పర్యావరణ వ్యవస్థను పరిరక్షించడానికి ప్రతి సంవత్సరం జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని జరుపుకుంటారు. పెరుగుతున్న పర్యావరణ సవాళ్లపై అవగాహన పెంచడం ఈ దినోత్సవ లక్ష్యం. పర్యావరణానికి పారిశ్రామికరణ వల్ల కూడా నదులు చెరువుల్లోకి పరిశ్రమల నుండి వస్తున్నటువంటి వ్యర్థాలను పంపడం ద్వారా జలచరాలు నశించడం వల్ల పర్యావరణానికి హాని కలుగుతుంది. అడవుల నరికి వేయడం వల్ల పర్యావరణంలో అసమతుల్యం ఏర్పడి వాతావరణంలో కూడా అసాధారణమైన మార్పులు తద్వారా వాతావరణంలో వేడిమి అనేది ఎక్కువగా పెరుగుతుంది. దానివల్ల పెద్ద పెద్ద మంచుకొండలు కరిగి సముద్రాలు, నదులు పొంగడం జరుగుతుంది. దీనిని నివారించుటకు మొక్కలు నాటాలి. 2025 ప్రపంచ పర్యావరణ దినోత్సవం థీమ్ ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయడం. ప్లాస్టిక్ నుండి పర్యావరణాన్ని కాపాడుకుని భావితరాలకి ఆరోగ్యవంతమైన పర్యావరణాన్ని అందించాలి అని అన్నారు. ఈ సందర్భంగా కళాశాలలో ప్రిన్సిపాల్, అధ్యాపకులు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జీ సుహాసిని, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు కవిత, రామా రత్నమాల, వి. మమత, వృక్ష శాఖాధిపతి డా. డి సునీత, అధ్యాపకులు మధు, డా.లక్ష్మీ కాంతం , డా.సునీత, అరుణ, రాజేశ్వరి, సుజాత, బాలరాజు, రేణుక, శ్రీలత, సామ్యూల్ ప్రవీణ్ కుమార్, డా.శ్రీనివాస్, సారంగపాణి, ఉదయశ్రీ, పద్మ, ,రాజిరెడ్డి,రాంరెడ్డీ, లఖాన్ సింగ్, రాజు, సుమలత, యుగంధర్, సుభాషిణి, ప్రతిభ, భారతి, అరుణ, భోధన బోధనేతర సిబ్బంది, కళాశాల విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయంతం చేశారు.

## ఇందిరమ్మ ఇండ్లను త్వరగా పూర్తి చేసుకోవాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

**ధర్మసాగర్ మండలం సయ్యద్ నగర్‌లో ఇందిరమ్మ ఇండ్లను పరిశీలన**





**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

ఇందిరమ్మ ఇండ్లను లబ్ధిదారులు త్వరగా పూర్తి చేసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం క్యాతంపల్లి పరిధిలోని సయ్యద్ నగర్ లో పలువురు లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు కొనసాగుతుండగా వాటిని అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఇండ్ల నిర్మాణాలకు ఇప్పటివరకు ఎంత ఖర్చయిందని, నిర్మాణ సామగ్రిని ఎక్కడి నుంచి తెచ్చుకుంటున్నారని, ఎప్పటిలోగా ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకుంటారని లబ్ధిదారులను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఇండ్ల పురోగతి, బిల్లుల చెల్లింపు తదితర వివరాలను స్థానిక పంచాయతీ కార్యదర్శి జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను మరింత వేగవంతంగా చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా గృహ నిర్మాణ శాఖ డీఈ సిద్ధార్థ నాయక్, ధర్మసాగర్ ఎంపీడీవో అనిల్ కుమార్, ఇతర అధికారులతో పాటు ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక కమిటీ ప్రతినిధులు, స్థానికులు పాల్గొన్నారు.


## వేడుకల కన్నా ప్రాణాలు ముఖ్యం

**న్యూఢిల్లీ,జూన్5(జై భీమ్ న్యూస్):**

బెంగళూరులో జరిగిన తొక్కిసలాట ఘటన యావత్ దేశాన్ని దిగ్భ్రాంతికి గురి చేసింది. ఈ ఘటనపై ప్రముఖులు సంతాపం తెలుపుతున్నారు. తాజాగా స్పందించిన భారత మాజీ కెప్టెన్ కపిల్ దేవ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. వేడుకల కంటే ప్రాణాలు ముఖ్యమని ఈ సందర్భంగా కపిల్ పేర్కొన్నారు. ఆర్సీబీ విజయోత్సవాల సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో అభిమానులు ప్రాణాలు కోల్పోయారనే వార్త ఎంతో బాధ కలిగించింది. ఇలాంటి ఘటనలు జరగకూడదని కోరుకుంటు-న్నా. ఈ ఘటన తర్వాత మనం మరో విషయం తెలుసుకోవాలి. మరోసారి ఇలాంటి కార్యక్రమాలు జరిగినప్పుడు ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలి.

## కొండగట్టు సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం

**జగిత్యాల జిల్లా జై భీమ్ న్యూస్**



కొండగట్టు ప్రధాన రహదారిపై గురువారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది , పెళ్లి బృందంతో వెళుతున్న కారును డీసీఎం వ్యాన్ బలంగా ఢీకొట్టింది, ఈ ఘటనలో కారులో ఉన్న మూడు నెలల చిన్నారి మృతి చెందగా వరుడుకి తీవ్ర గాయాలయ్యాయి.. స్థానికుల సమాచారం ప్రకారం.. నిన్న రాత్రి మహారాష్ట్ర నాందేడ్ నుంచి కరీంనగర్ జిల్లా హుజురాబాద్ కు పెళ్లి బృందంతో కారులో వస్తుండగా కొండగట్టు రోడ్డు వద్ద పెళ్లి బృందం కారును డీసీఎం వ్యాన్ ఢీకొట్టింది దీంతో కారులో ఉన్న చిన్నారి సంఘటన స్థలంలో చనిపోగా పెళ్లి కుమారుడికి తీవ్ర గాయాలు కాగా.. జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గురువారం ఉదయం 7: 56 గంటలకు కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ లో పెళ్లి జరగవలసి ఉంది ఈ ఘటనతో పెళ్లి ఆగిపోయింది.. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## పర్యావరణ పరిరక్షణతో మానవ మనుగడ

**కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

పర్యావరణ పరిరక్షణతో మానవ మనుగడ అని కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి అన్నారు, విశ్వవిద్యాలయ జాతీయ సేవా పథకం, అవేన్యు ప్లాంటేషన్ అద్వర్యంలో, విశ్వవిద్యాలయ కే-హబ్ ప్రాంగణంలో, జూన్ 5 గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని, వన మహోత్సవం సందర్భంగా ఉదయం 10.00 గంటలకు మొక్కలు నాటుతూ బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు, వాలంటీర్ లతో మాట్లాడారు, పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అన్నారు, ప్రకృతి సమత్యులత, జీవవైవిద్యం కాపాడటం లో మొక్కలు ప్రధాన భూమిక వహిస్తాయి అని, వన మహోత్సవం కార్యక్రమం కొనసాగుతూ ఉంటుంది అని అన్నారు, రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం మాట్లాడుతూ కాంపస్ లో విరివిగా మొక్కలు నాటేందుకు సిద్దంగా ఉన్నాం అని, వన మహోత్సవంలో అందరి భాగస్వామ్యం అవసరమని అన్నారు, విచ్చియా గ్రీన్ ఫాం, టర్మినేలియా, లగారోస్ట్రోమియా మొక్కలు నాటినట్టు తెలిపారు, ఈ కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు ఆచార్య బి. సురేష్ లాల్, డాక్టర్ బి. రమ, డాక్టర్ సుదర్శన్, కే. అనితా రెడ్డి, డీన్ లు ఆచార్య టి. మనోహర్, ఆచార్య గాదె సమ్మయ్య, ఆచార్య జి.హనుమంతు, పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల, విశ్వవిద్యాలయ జాతీయ సేవా పథకం సమన్వయ అధికారి ఆచార్య ఈసం నారాయణ, కే హబ్ డైరెక్టర్ ఆచార్య టి. సవితా జ్యోత్స్న, అడ్మిషన్ ల డైరెక్టర్ ఆచార్య సి.జే.శ్రీలత, అవేన్యు ప్లాంటేషన్ ఇంచార్జ్ డాక్టర్ పి. వెంకటయ్యతో పాటు బోధనా,బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు, వాలంటీర్ పాల్గొన్నారు.



## పోలీస్ స్టేషన్ సాక్షిగా ప్రేమజంటపై దాడి చేసిన ఘటన



**వరంగల్ జిల్లా (నల్లబెల్లి) జై భీమ్ న్యూస్**

పోలీస్ స్టేషన్ ఆవరణలోనే ప్రేమ జంటపై దాడి జరిగింది. నల్లబెల్లి పోలీస్ స్టేషన్ ఆవరణలో ప్రేమ పెళ్లి వ్యవహారం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. స్థానికుల వివరాల ప్రకారం..... హన్మకొండ జిల్లా శాయంపేట మండలం ఆరేపల్లి గ్రామానికి చెందిన నితీషా, శాయంపేట మండలం పత్తిపాక గ్రామానికి చెందిన పల్లెబోయిన మణిరాజ్, గత నెల 24న వడాల నితీషా ను ప్రేమ వివాహం చేసుకున్నాడు, పెళ్లి అనంతరం శనిగరంలోని తన చిన్నమ్మ ఇంట్లో వారు కొంత కాలం తలదాచుకున్నారు. విషయం తెలుసుకున్న యువతి బంధువులు వారిపై దాడికి యత్నించారు. దీంతో వారు అక్కడి నుంచి బయటపడి పోలీస్ స్టేషన్ కు వెళ్లారు. నల్లబెల్లి పోలీస్ స్టేషన్ ఆవరణలోనే యువతి బంధువులు యువకుడిపై విచక్షణా రహితంగా దాడి చేశారు. యువకుడిపై పిడిగుద్దులతో దాడి చేసి యువతిని లాక్కెళ్లే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో పోలీసులు యువతి బంధువులను అడ్డుకొని పలువురిపై హత్యాయత్నం కేసులు నమోదు చేశారు. ఆ తరువాత ప్రేమజంటకు పోలీసులు ఆశ్రయం కల్పించారు. నితీషను పోలీస్ స్టేషన్ లోకి తీసుకెళ్లి కౌన్సిలింగ్ ఇచ్చారు. తను తన భర్తతోనే ఉంటానని పోలీసులకు నితీష తేల్చి చెప్పింది. దీంతో పోలీసులు నితీష తల్లిదండ్రులను, బంధువులను అక్కడి నుంచి పంపించేశారు.

## ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు ఆదాయపన్ను అవగాహన సదస్సు




**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

జిల్లా కలెక్టరేట్ భవనంలో ఆదాయపన్ను శాఖ వారు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు సంబంధించిన ఆదాయపు పన్ను గురించిన అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని విచ్చేసిన ఆదాయపన్ను అదనపు కమిషనర్ రావిష్ వి. బట్ట్ మాట్లాడుతూ ప్రతి ఆర్థిక సంవత్సరానికి ఇచ్చిన గడువు లోపల వ్యవసాయ సహకార సంస్థలు ఐటీ రిటర్న్లు ఫైల్ చేయాలని, అలా చేసిన వారికి మాత్రమే సెక్షన్ 80పి, ఇతర మినహాయింపులు లభిస్తాయని పేర్కొన్నారు. ఆదాయపన్ను ఉపకమిషనర్ జి. రవికిరణ్ ప్రాథమిక సహకార సంఘాల ఆదాయపు పన్ను నిబంధనలను, మినహాయింపులకు సంబంధించిన చట్టాలను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రాథమిక వ్యవసాయ సహకార సంస్థల కార్యదర్శులు, జిల్లా సహకార సంఘం అధికారులు పాల్గొన్నారు. వరంగల్ జిల్లా ఆదాయ పన్ను అధికారి జి. చక్రధారిమాట్లాడుతూ ఆదాయపన్ను శాఖ నోటీసులకు సంబంధించిన సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావలసిందిగా కోరారు.

## జంతు శాస్త్ర విభాగ సెమినార్ ప్రొసీడింగ్స్‌ను విడుదల చేస్తున్న వైస్ ఛాన్సలర్

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

కాకతీయ విశ్వవిద్యాలయం జంతు శాస్త్ర విభాగం గత మార్చి 11, 12 న నిర్వహించిన "ఇనోవేటివ్ టెక్నిక్స్ ఇన్ యానిమల్ బయోటెక్నాలజీ అండ్ ఇమ్యూనాలజీ ఫర్ డిసీజ్ ప్రివెన్షన్ అండ్ మేనేజ్‌మెంట్" అనే జాతీయ సదస్సు యొక్క పూర్తి పరిశోధనా పత్రాలతో కూడిన ఐ.ఎస్.బీ.ఎన్ నంబర్ కలిగిన ప్రొసీడింగ్స్‌ను ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం గురువారం విశ్వవిద్యాలయ వీసీ ఛాంబర్‌లో నిర్వహించబడింది. కేయూ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ప్రతాప్ రెడ్డి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రామచంద్రం, జీవశాస్త్ర విభాగాధిపతి ప్రొఫెసర్ షమిత, ఆ విభాగానికి చెందిన ప్రొఫెసర్లు వెంకయ్య, ఇస్తారీ, నారాయణలు ఈ ప్రొసీడింగ్స్ ఆవిష్కరణలో పాల్గొన్నారు. ఈ ప్రొసీడింగ్స్‌లో జంతు జీవసాంకేతికం మరియు రోగ నిరోధక శాస్త్రాల్లో వినూత్న పద్ధతులపై దేశవ్యాప్తంగా నిపుణులచే సమర్పించబడిన పూర్తి పత్రాలు పొందుపరచబడ్డాయి. విద్యార్థులు, పరిశోధకులకు ఇది కీలకమైన వనరు కావడంతో పాటు, రోగ నివారణ, నిర్వహణకు శాస్త్రీయ గ్రంథంగా నిలవనుంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని కేయూ వీసీ, రిజిస్ట్రార్ లు జంతుశాస్త్ర కార్యకలాపాలను అభినందించారు మరియు మరిన్ని ఇలాంటి శాస్త్రీయ గ్రంథం ప్రచురించాలని ఆకాంక్షించారు.



జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# భూమి సారవంతానికి రసాయన ఎరువుల వాడకం తగ్గించి పచ్చిరొట్ట ఎరువులు సాగు చేయాలి





**జిల్లా నోడల్ అధికారి డాక్టర్. ఎన్.రాజన్న**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

మామునూర్ కృషి విజ్ఞాన కేంద్రం, వరంగల్ జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న వికాసిత్ కృషీ సంకల్ప అభియాన్ గురువారం నల్లబెల్లి మండలంలోనీ రుద్రగూడెం, మదపల్లి, రాంపూర్, శనిగరం, గుండ్లపాడు గ్రామాలలో జరిగిందని జిల్లా నోడల్ అధికారి డాక్టర్. ఎన్.రాజన్న తెలిపినారు. మదపల్లి గ్రామంలో జరిగిన కార్యక్రమంలో డాక్టర్.కె.శ్రీనివాస్ మాట్లాడుతూ భూమి సారవంతం చేయడానికి, రసాయన ఎరువుల వాడకం తగ్గించడానికి పచ్చిరొట్ట ఎరువులు సాగు చేయాలని సూచించారు. పచ్చిరొట్ట ఎరువులను అందించడానికి, జనుము,జీలుగ, పెసర, పిల్లి పెసర,అలసంద వంటి పైర్లను సాగు చేయాలని సూచించారు. శనిగరం గ్రామంలో దామోదర్ రెడ్డి, అసిస్టెంట్ డైరెక్టర్ అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో ప్రధాన పంటలైన ప్రత్తి, వరి, మొక్కజొన్న వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు భూసార పరీక్ష యొక్క ఆవశ్యకత, విత్తనాల శుద్ధి గురించి రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. అదేవిధంగా నేడు ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా ఆయా గ్రామాల్లో మొక్కలను కూడా నాటడం జరిగింది. మరియు ప్రకృతిలో పర్యావరణం యొక్క సమతుల్యత, వాతావరణ కాలుష్యం గురించి రైతులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి ప్రధాన శాస్త్రవేత్తల బృందం డాక్టర్. తంబిరాజు, డాక్టర్.సురేష్, డాక్టర్.పి. రత్న కుమార్, డాక్టర్.కె .శ్రీనివాస్, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్.ఆర్.అరుణ జ్యోతి,డాక్టర్. సి.హెచ్. సౌమ్య,డాక్టర్.ఎ.రాజు డాక్టర్.జె.సాయి కిరణ్, రైతులు పాల్గొన్నారు.

## పొలిటికల్ సైన్సు విభాగ వర్కుషాపులో పాల్గొన్న డాక్టర్ ఎ. హరిప్రసాద్



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

పరిశోధనకు కేంద్ర బిందువు ఊహ జనిత సిద్ధాంతం. డా ఏ హరిప్రసాద్ ఈ రోజు కాకతీయ యూనివర్సిటీ రాజనీతి శాస్త్ర విభాగంలో విభాగ అధిపతి డాక్టర్ సంకినేని వెంకటయ్య ఆధ్వర్యంలో జరిగిన పరిశోధన పద్ధతులు అవగాహన తరగతులలో రాజనీతి శాస్త్రం విశ్రాంతి అధ్యాపకులు డాక్టర్ హరిప్రసాద్ విస్తృత ఉపన్యాసం చేస్తూ సామాజిక శాస్త్ర పరిశోధనకు ఉహ జనిత సిద్ధాంతం అనేది కేంద్ర బిందువుగా ఉంటుందని తెలియజేశారు అతడు చేసే పరిశోధనలో ఫలితం ఏమిటి అనేది ముందే ఊహించుకోవాల్సి ఉంటుంది. అతడు ఊహించుకున్నట్లు ఆ ఫలితం తేలవచ్చు లేదా అంచనాలకు అనుకూలంగా ఫలితం లేకున్నా పరిశోధకుడు అప్పుడు బాధపడాల్సిన అవసరం లేదు కానీ పరిశోధన చేసేటప్పుడు ఆ పరిశోధనలు వివిధ అంశాలపై ఆధారపడి ఉంటుంది అవి ఏమిటంటే స్పష్టత ఉండాలి, పరీక్షించదగినదిగా ఉండాలి, నిర్దిష్టంగా ఉండాలి, సిద్ధాంతపురమైన పునాది కలిగి ఉండాలి, పరిశోధన తప్పు కావచ్చు అని సూచించదగినదిగా ఉండాలి. పరిశోధనలో పరిశోధన రూపకల్పన అనేది కీలకంగా పనిచేస్తుంది ముఖ్యంగా వివరణాత్మక పరిశోధన, విశ్లేషణాత్మక పరిశీలన, మిశ్రమ పద్ధతి పరిశీలన, క్వాంటిటీ మెథడ్, క్వాలిటీ మెథడ్, ఇవే కాకుండా పరిశోధన లో ప్రాథమిక సమాచారం, ద్వితీయ సమాచారం అనేది అతి కీలకంగా ఉంటుంది పరిశోధనలో ప్రశ్నాపత్రం, ఇంటర్వ్యూ, గణాంక పద్ధతులు, గురించి చెబుతూ రీసెర్చ్ డిజైన్ ఎందుకు అవసరం అంటే ఇది పరిశోధన స్పష్టతను పెంచుతుందని, సమయాన్ని వనరులను సరిగా వినియోగించుకునేలా చేస్తుందని, విశ్వస్యతను కలగచేస్తుంది, పరిశోధన లక్ష్యాలను సులభంగా సాధించడానికి సహకరిస్తుందని అనేక అంశాల మీద వివరంగా తెలియచేశారు ఈ కార్యక్రమంలో బి వోఎస్ డాక్టర్ గడ్డం కృష్ణయ్య, అధ్యాపకులు డాక్టర్ వడ్లకొండ సత్యనారాయణ, డాక్టర్ వాడపల్లి నాగరాజు, రాజనీతి శాస్త్రంతో పాటు వివిధ విభాగాలకు సంబంధించిన రీసెర్చ్ స్కాలర్స్ పాల్గొన్నారు.

## భూమి వివాదంలో గాయపడిన వృద్ధుడిని పరామర్శించిన కడుగోడి సోణప్ప



**శాంతిపురం జై భీమ్ న్యూస్ :**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని చిత్తూరు జిల్లా కుప్పం తాలూకా శాంతిపురం మండలం రామగాని పల్లి నివాసం ఉన్నటువంటి కోటపల్లి నేతప్ప పై అదే గ్రామానికి చెందినటువంటి వెంకటేష్ కుమారులు శివకుమార్ సుబ్రహ్మణ్యం అతని కుటుంబ సభ్యులు వృద్ధుడి పైన దాడి చేసిన సంగతి తెలుసుకున్న కర్ణాటక రాష్టానికి చెందిన కర్ణాటక దళిత క్రియా వేదికే రాష్ట్ర అధ్యక్షుడు కడుగోడి సోణప్ప బుధవారం రోజు వెళ్లి పరామర్శించడం జరిగింది. అతను మాట్లాడుతూ వృద్ధుడు అని కూడా చూడకుండా అతనిపై దాడి చేసినవారి పైన రాళ్లు బూదుగురు పోలీస్ స్టేషన్ కు వెళ్లి పోలీసులతో మాట్లాడి వృద్ధుడిపై దాడి చేసిన వారిపై చట్ట ప్రకారం సంబంధించిన వారి పై చర్యలు తీసుకోవాలని అభ్యర్థించారు.

## ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మీ అందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు

**మద్దిశెట్టి సామేలు నేషనల్ కోఆర్డినేటర్ ప్రపంచ సాంస్కృతిక పర్యావరణ పరిరక్షణ కమిషన్**

**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**





ప్రతి సంవత్సరం జూన్ 5న జరుపుకునే ఈ దినోత్సవం, మన భూమి యొక్క ప్రాముఖ్యతను, పర్యావరణ పరిరక్షణ ఆవశ్యకతను గుర్తుచేస్తుంది.

నేడు మనం ఎదుర్కొంటున్న వాతావరణ మార్పులు, కాలుష్యం, జీవవైవిధ్య నష్టం వంటి సవాళ్లు మానవాళి మనుగడకే ప్రమాదకరంగా మారాయి. ఈ విపత్కర పరిస్థితుల నుండి మన గ్రహాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. ప్రపంచ సాంస్కృతిక పర్యావరణ పరిరక్షణ కమిషన్ (వరల్డ్ కల్చరల్ ఎన్విరాన్మెంటల్ ప్రొటెక్షన్ కమిషన్) జాతీయ కోఆర్డినేటర్‌గా, పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని నేను విజ్ఞప్తి చేస్తున్నాను. చిన్న చిన్న చర్యల ద్వారా కూడా మనం గొప్ప మార్పును తీసుకురాగలం. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం.., చెట్లను నాటడం, సంరక్షించడం..., నీటిని పొదుపుగా వాడటం.., పునరుత్పాదక ఇంధన వనరులను ప్రోత్సహించడం.. పర్యావరణ స్పృహను పెంచడం మన పూర్వీకులు అందించిన ప్రకృతి సంపదను భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనపై ఉంది. పర్యావరణ పరిరక్షణ అనేది కేవలం ప్రభుత్వాల బాధ్యత మాత్రమే కాదు, ప్రతి పౌరుడి నైతిక బాధ్యత. ఈ ప్రపంచ పర్యావరణ దినోత్సవం నాడు, మనమంతా పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి, హరిత భవిష్యత్తు కోసం కృషి చేద్దామని ప్రతిజ్ఞ చేద్దాం అని మద్దిశెట్టి సామేలు నేషనల్ కోఆర్డినేటర్ ప్రపంచ సాంస్కృతిక పర్యావరణ పరిరక్షణ కమిషన్ అన్నారు.

## మడిపల్లి గ్రామ చిరకాల వాంఛ రోడ్డు సాకారం చేసిన ఎమ్మెల్యే నాగరాజు

**గ్రామ అభివృద్ధికి, గ్రామస్తులు, నాయకులు అధికారులకు, ప్రభుత్వానికి సహకరించాలి.**

**ఇచ్చిన మాట నిలబెట్టున్న ముందుకు ఎమ్మెల్యే నాగరాజు**

**మడిపల్లి నుంచి రాపాక పల్లె వరకు 2 కోట్ల రూపాయల నిధులతో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నాగరాజు**



**హన్మకొండ జిల్లా (హసన్ పర్తి) జై భీమ్ న్యూస్**

కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు చేతుల ప్రభుత్వమని నిరూపిస్తూ వర్ధన్నపేట నియోజకవర్గం అభివృద్ధి లక్ష్యంగా చేస్తూ నేడు హసన్ పర్తి మండల పరిధిలోని మడిపల్లి గ్రామ ప్రజల సౌకర్యార్థం గత పాలకుల నిర్లక్ష్యంతో దశాబ్దాలుగా చిరకాల కల రోడ్డు సహకారం చేస్తూ సిఆర్ఆర్ నిధుల సుమారు రెండు కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించబోతున్న రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన గౌరవ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు. తోలుత ఎమ్మెల్యే నాగరాజుని గ్రామస్తులు శాలువాతో సత్కరించి ఘన స్వాగతం పలికారు అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ.. గ్రామీణ అభివృద్ధి ప్రభుత్వ ప్రాధాన్యత, ప్రతి గ్రామానికి అవసరమైన మౌలిక వసతులు కల్పించడమే మా ప్రభుత్వ లక్ష్యం. నాణ్యతతో పనులు ఈ పనులు పారదర్శకంగా, నాణ్యతతో చేయాలన్నదే నా స్పష్టమైన ఆదేశం. ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదల ఈ సీసీ రోడ్లు, డ్రైన్లు పూర్తయిన తర్వాత ప్రజలకు మంచి వాతావరణం, రవాణా సౌలభ్యం, శుభ్రత అందుతుంది. ప్రతి పథకం ప్రతి ఇంటికి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి పథకాలను ప్రతి గ్రామానికి, ప్రతి ఇంటికీ తీసుకెళ్లే బాధ్యతను నేను గౌరవంగా తీసుకుంటున్నాను. ప్రజల సహకారం కీలకం అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం అత్యంత అవసరం. మీ ఆశీర్వాదం, మీ సహకారం నాకు బలంగా నిలుస్తుంది అన్నారు. గత 10 బిఆర్ఎస్ ప్రభుత్వం దోచుకున్న సొమ్ము అంతా సోషల్ మీడియాలో పెట్టి కాంగ్రెస్ పార్టీ మీద బుద్ధి జల్లే ప్రయత్నం చేస్తూ ప్రజలను మభ్యపెడుతూ నాటకాలు ఆడుతూ ఇప్పుడు కొత్తగా లిక్కర్ రాని అలియాస్ కవిత మళ్లీ తెలంగాణలో దోచుకునేందుకు జాగృతి అని మళ్ళీ తెర మీదికి వస్తున్నారు తస్మాత్ జాగ్రత్త తెలంగాణ ప్రజలు మీ మాటలు విని మోసపోవడానికి ఎవరు లేరు మా నాయకుడు రేవంత్ రెడ్డి గారిని విమర్శించే ముందు ఒకసారి నిన్ను నువ్వు ఆలోచించుకో కవిత తస్మాత్ జాగ్రత్త నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడకుంటే తెలంగాణ సమాజం మిమ్మల్ని ఎవరు క్షమించరు అయ్యా బిడ్డ కలిసి ఆడుతున్న నాటకాలన్నీ ప్రజలందరూ గమనిస్తున్నారు మీ పార్టీకి పుట్టగతులు లేకుండా ప్రజలు తగిన బుద్ధి చెప్పిన కూడా మీకు సిగ్గు రావడంలేదన్నారు. మడిపల్లి గ్రామంలోని అన్ని సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ ముందుకు వెళ్తానన్నారు. గ్రామానికి తర్వలోనే మరిన్ని ఇందిరమ్మ ఇళ్లు కేటాయించేందుకు కృషి చేస్తానన్నారు. అలాగే మీకు ఏ సమస్య ఉన్న నా డయల్ యువర్ ఎమ్మెల్యే 8096107107 కి ఫోన్ చేసి మీ సమస్య తెలియజేసే త్వరితగతన మీ సమస్య పరిష్కరించే విధంగా కృషి చేస్తాను అన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు ఏఎంసీ వైస్ చైర్మన్ తంగళ్ళపల్లి తిరుపతి, హసన్పర్తి మండల పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, స్థానిక గ్రామ పార్టీ అధ్యక్షుడు మాచర్ల మహేందర్, మాజీ సర్పంచ్ చిర్ర సుమలత విజయ్ కుమార్, నాయకులు సుధాకర్ రెడ్డి, రాజు, శ్రీరామ్ తో పాటు మండల, గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## అమ్మకానికి తీసుకెళ్తున్న కేసులో సీజైన గంజాయి

**గంజాయి కేసులో తాండూర్ ఎక్సైజ్ కానిస్టేబుల్**

**తనిఖీల్లో పట్టుకున్న షాద్ నగర్ పోలీసులు**

**1.5 కిలోల గంజాయి పట్టివేత**

**షాద్ నగర్ సిఐ విజయకుమార్ వెల్లడి**




**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

షాద్ నగర్ లో పోలీసులు సాధారణ తనిఖీలు చేస్తున్న సమయంలో ఓ యువకుడిని అదుపులోకి తీసుకోగా అతని వద్ద కిలోన్నర గంజాయి లభించింది.. తీగ లాగితే డొంక కదిలినట్టు తాండూరు ఎక్సైజ్ కార్యాలయంలో సీజ్ అయిన గంజాయిని బయటికి తీసి ఓ ఎక్సైజ్ కానిస్టేబుల్ దీనిని తన బంధువు ద్వారా విక్రయించెందుకు తీసుకు వెళుతుండగా రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పోలీసులు పట్టుకున్నారు. ఈ సంచలన సంఘటన వివరాలను షాద్ నగర్ పట్టణ సిఐ విజయ్ కుమార్ గురువారం ఈ కేసుకు సంబంధించిన విషయాలు మీడియాకు వెల్లడించారు. ఈనెల 4వ తేదీన పట్టణంలోని ఫరూక్ నగర్ యాదవ కాలనీ ఈద్గా వద్ద స్థానిక ఎస్సై దేవరాజ్ వాహనాల తనకి చేస్తుండగా అంజద్ (32) అనే యువకుడు చేతిలో కవర్ తీసుకొని అనుమానాస్పదంగా వెళుతుండగా పోలీసులు అతని వద్ద సోదా చేశారు. చేతి కవర్ లో గంజాయి వాసనను పసిగట్టి ఎస్సై దేవరాజ్ తదితర సిబ్బంది అతని అదుపులోకి తీసుకున్నారనీ సిఐ విజయ్ కుమార్ వెల్లడించారు. వికారాబాద్ జిల్లా తాండూర్ ఎక్సైజ్ కార్యాలయంలో కానిస్టేబుల్ గా పనిచేస్తున్న గులాం సుల్తాన్ అహ్మద్ (52) సీజ్ చేసి ఉంచిన గంజాయిని బయటకు తీసి తన వరుసకు కుమారుడైన అంజద్ కు అమ్మాలని అందజేశాడనీ పోలీసులు పేర్కొన్నారు. ఈ గంజాయిని అమ్మే క్రమంలో అంజాత్ షాద్ నగర్ పోలీసులకు చిక్కినట్లు తెలిపారు. కంచె చేను మేసిన చందంగా తప్పుచేసి ఇరుక్కున్న ఎక్సైజ్ కానిస్టేబుల్ గులాం సుల్తాన్ అహ్మద్, అంజద్ ఇరువురులను పోలీసులు గురువారం అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. 75 వేల విలువగల ఈ గంజాయితోపాటు రెండు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు పేర్కొన్నారు. నిందితులు జల్సాలకు అలవాటు పడి సులభ మార్గంలో డబ్బులు సంపాదించాలని తన వరుసకు బాబాయి అయిన గులాం సుల్తాన్ అహ్మద్ తో కలిసి గంజాయి విక్రయాలకు పాల్పడ్డారని పేర్కొన్నారు. ఈ కేసును శంషాబాద్ డిసిపి రాజేష్ అడిషనల్ డీసీపీ పూర్ణచందర్, షాద్ నగర్ ఏసీపీ లక్ష్మీనారాయణ సీఐ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో కేసు నమోదు చేసుకుని ఈ కేసులో చాకచక్యంగా వ్యవహరించిన ఎస్సై దేవరాజును అభినందిస్తూ వారికి తగిన రివార్డు కోసం పై అధికారులకు సిఫార్సు చేయడం జరిగిందని సిఐ విజయకుమార్ తెలిపారు.

## బెంగుళూరు ఘటనపై దిద్దుబాటు చర్యలు

**పోలీస్కమిషనర్‌పై సస్పెన్షన్ వేటు**

**బెంగళూరు,జూన్5(జై భీమ్ న్యూస్):**

ఆర్సీబీ విజయోత్సవాల వేళ బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో చోటుచేసుకున్న విషాద ఘటనపై కర్ణాటక ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. బెంగళూరు పోలీస్ కమిషనర్‌తో పాటు తొక్కిసలాటతో సంబంధం ఉన్న ఇతర పోలీస్ ఉన్నతాధికారులపై సస్పెన్షన్ వేటు పడింది. ఈ మేరకు సీఎం సిద్ధరాయ్య ఆదేశాలు జారీ చేశారు. ఆర్సీబీ, డీఎన్ఏ ఈవెంట్ మేనేజ్‌మెంట్ ఏజెన్సీ, కర్ణాటక క్రికెట్ అసోసియేషన్ ప్రతినిధులను అరెస్టు చేయాలని సీఎం ఆదేశించారు. తొక్కిసలాట ఘటనపై దర్యాప్తు చేసేందుకు విశ్రాంత హైకోర్టు జడ్జి నేతృత్వంలో ఏకసభ్య కమిషన్ ఏర్పాటు చేయనున్నట్లు- సిద్ధరామయ్య తెలిపారు. ఈ కమిషన్ 30 రోజుల్లో నివేదిక సమర్పిస్తుందని తెలిపారు.

# మొక్కలు నాటడంలో నిర్లక్ష్యం వద్దు

**మాస్కులు ధరించే పరిస్థితి రావద్దన్న పొన్నం**

**తార్నాక ఆర్టీసీ ఆస్పత్రికి పర్యావరణ అవార్డు**

**హైదరాబాద్,జూన్5(జై భీమ్ న్యూస్):**

మొక్కలను నాటడంలో నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్ తరాలు ఆక్సిజన్ మాస్కులు పెట్టుకునే పరిస్థితి వస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లోని గోల్కొండ ఏరియా ఆస్పత్రిలో మంత్రి మొక్కలు నాటారు. కాలుష్య నియంత్రణ చేయకపోవడంతో అనేక రకాల వ్యాధులు వస్తున్నాయన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడాన్ని సామాజిక బాధ్యతగా తీసుకోవాలని.. వాటిని సంరక్షించుకోవాలని కోరారు. ఇదిలావుంటే తెలంగాను రోడ్డు రవాణ సంస్థ ఆధ్వర్యంలో నడుస్తున్న తార్నాక ఆస్పత్రికి పర్యావరణ అవార్డు లభించింది. టీ-జీఎస్ ఆర్టీసీ తార్నక ఆస్పత్రికి ఉత్తమ పర్యావరణ పరిరక్షణ అవార్డు దక్కింది. పర్యావరణ పరిరక్షణలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చినందుకు ఈ అవార్డు లభించింది. ప్రభుత్వ ఆస్పత్రుల కేటగిరిలో బయోమెడికల్ వేస్ట్ మేనేజ్ మెంట్, ప్లాస్టిక్ వేస్ట్ తగ్గింపులో ఆస్పత్రి చేసిన కృషికి గాను ఈ అవార్డు వచ్చింది. అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ లోని సనత్ నగర్ టీ-బీపీసీబీ కార్యాలయంలో ఈ అవార్డును ఆస్పత్రి బృందానికి మంత్రి ఈ అవార్డులను ప్రదానం చేశారు. ఈ అవార్డును టీ-జీఎస్ఆర్టీసీ ఆస్పత్రి బృందానికి ముఖ్యఅతిథిగా వచ్చిన దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అందజేశారు. తార్నాక ఆస్పత్రికి ఉత్తమ పర్యావరణ పరిరక్షణ అవార్డు లభించడం పట్ల ఆ సంస్థ ఎండీ సజ్జనార్ హర్షం వ్యక్తం చేశారు. ఈ అవార్డు ఆస్పత్రిలో ఆరోగ్య సంరక్షణను మెరుగుపర్చడం తోపాటు-, పర్యావరణ పరిరక్షణ కొనసాగించేందుకు ప్రేరణ అని అన్నారు ఆస్పత్రిలో బయో-మెడికల్ వేస్ట్ మేనేజ్‌మెంట్, ఎ÷-లాస్టిక్ వేస్ట్ తగ్గింపు, ఘన వ్యర్థాల నిర్వహణ పకడ్బందిగా చేస్తోన్న వైద్యులు, సిబ్బందిని ఈ సందర్భంగా సజ్జనార్ అభినందించారు.

# పొగాకు రైతులకు భరోసా

**ఆందోళన వద్దన్న మంత్రి అచ్చన్న**

**అమరావతి,జూన్5(జై భీమ్ న్యూస్):**

పొగాకు కొనుగోలు విషయంలో రైతులకు ఆందోళన వద్దని ఏపీ వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. అమరావతిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. మిగిలిన 25 మిలియన్ కేజీల పొగాకు ప్రభుత్వం మార్క్ ఫెడ్ నుంచి కొనుగోలు చేస్తుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో 7 మార్కెట్ యార్డ్ ల నుంచి పొగాకు కొనుగోలు జరుగుతుందని తెలిపారు. రైతులు నల్లబెల్లి పొగాకు బదులుగా ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి పెట్టాలని సూచించారు. మామిడి, కోకో పంటల విషయంలో కూడా ప్రభుత్వం దృష్టి పెట్టిందని స్పష్టం చేశారు.మామిడి పంట కొనుగోలుకు సంబంధించి చర్యలు తీసుకుంటు-న్నామని మంత్రి తెలిపారు. కోకో విషయంలో కూడా కొనుగోలుకు సంబంధించి రైతులకు ఇబ్బంది లేకుండా చూస్తామని చెప్పారు. గతంలో ఎప్పుడు లేని విధంగా పంటల కొనుగోలుకు సంబంధించి, ప్రధానంగా పొగాకు.. మామిడి.. కోకో విషయంలో రైతులకు ఇబ్బందులు లేకుండా జాగ్రత్తలు తీస్కుంటున్నామని తెలిపారు.

# ట్రావెల్ బ్యాగులో మహిళ మృతదేహం

**కేసును ఛేదించిన పోలీసులు**

**నేపాల్ యువతిగా గుర్తింపు..హంతకుడూ నేపాలీయుడే**

**హైదరాబాద్,జూన్5(జై భీమ్ న్యూస్):**

హైదరాబాద్ నగర శివారులోని బాచుపల్లిలో ట్రావెల్ బ్యాగులో మహిళ మృతదేహం కేసును పోలీసులు ఛేదించారు. సీసీ కెమెరాల ఆధారంగా నిందితుడిని గుర్తించిన పోలీసులు.. మృతదేహాన్ని నేపాల్‌కు చెందిన యువతిగా గుర్తించారు. నేపాల్‌కు చెందిన విజయ్ అనే వ్యక్తి మే 23న యువతిని హత్య చేసి మృతదేహాన్ని ట్రావెల్ బ్యాగ్‌లో పెట్టి బాచుపల్లి-మియాపూర్ రహదారి సమీపంలోని నిర్మానుష్య ప్రాంతంలో పడేసినట్టు పోలీసుల దర్యాప్తులో తేలింది. కేపీహెచ్‌బీలో నిందితుడు సూట్ కేస్ కొనుగోలు చేసినట్టు- పోలీసులు ఆధారాలు సేకరించారు. బుధవారం ఉదయం ట్రావెల్ బ్యాగులో మహిళ మృతదేహం కలకలం రేపింది. ఇక్కడ రెండు రోజులుగా దుర్వాసన వస్తుండటాన్ని వాహనదారులు గుర్తించారు. బుధవారం సమస్య మరింత పెరగడంతో పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు వచ్చి పెద్ద ట్రావెల్ బ్యాగును తెరిచి చూడగా 25-35 ఏళ్ల మధ్య వయసున్న మహిళ మృతదేహం కనిపించింది. మెడలో మంచానికి ఉపయోగించే నవారు ఉండటాన్ని గమనించి ఆమెను హత్య చేసి ఉంటారని, ఎక్కడో వేరే ప్రదేశంలో హతమార్చి ఇక్కడికి తీసుకొచ్చి పడేసి ఉంటారని భావించారు. ఒంటిపై ఎరుపు రంగు పంజాబీ దుస్తులు, చేతికి మట్టి గాజులు ఉన్నాయి. మృతదేహం తీరును బట్టి వారం నుంచి పది రోజుల క్రితం చనిపోయినట్లు- నిర్ధారించారు. ఈ సంఘటన స్థానికంగా కలకలం సృష్టించడంతో పోలీసులు నాలుగు బృందాలతో దర్యాప్తు ప్రారంభించారు. సీసీ కెమెరాల ఆధారంగా నిందితుడిని గుర్తించారు.

# వియత్నాంలో వేగంగా బైకు నడుపుతూ గోడకు ఢీ

**ప్రమాదంలో ఆసిఫాబాద్ మెడికల్ విద్యార్థి మృతి**

**విద్యార్థి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే**

**ఆదిలాబాద్,జూన్5(జై భీమ్ న్యూస్):**

వియత్నాంలోని కాన్ థో నగరంలో జరిగిన ఓ ప్రమాదంలో తెలంగాణకు చెందిన విద్యార్థి మృతిచెందాడు. మృతుడిని కొమరంభీం ఆసిఫాబాద్ జిల్లాకు చెందిన అర్షిద్ అశ్రిత్‌గా అక్కడి అధికారులు గుర్తించారు. అర్షిద్ అక్కడ ఎంబీబీఎస్ మూడవ సంవత్సరం చదువుతున్నాడు. బుధవారం జరిగిన ఈ ప్రమాదంలో అర్షిద్ నడిపిన బైకు వేగంగా రావడంతో అది అదుపుతప్పి గోడను ఢీకొట్టింది. ఈ ప్రమాద సమయంలో అతనితోపాటు ఉన్న అతని స్నేహితుడు తీవ్రంగా గాయపడ్డాడు. బైక్ వేగంగా వెళుతుందని, అదుపుతప్పి నేరుగా గోడను ఢీకొనడంతో ఇద్దరూ పైకి ఎగిరిపడిన దృశ్యాలు దగ్గరలోని సిసిటివీ కెమెరాలో రికార్డయ్యాయి. ఇందుకు సంబంధించి వీడియో నెట్టింట వైరల్ అయ్యింది. ఈ వీడియోలో మొదట ఓ ప్రశాంతంగా ఉన్న వీధి కనిపిస్తుంది. అలా ఉన్న సమయంలో రోడ్డుపై వేగంగా వచ్చిన ఓ బైకు గోడను చాలా గట్టిగా గుద్దుతుంది. ఢీకొట్టే వేగం ఎంతగా ఉందో స్పష్టంగా కనిపిస్తోంది. ఎందుకంటే, ఢీ కొట్టిన తర్వాత ఇద్దరూ గాల్లోకి ఎగిరిపోతూ కనిపించారు. ఇకపోతే మృతి చెందిన అర్షిద్ తల్లిదండ్రులు అర్జున్, ప్రతిమలు ఆసిఫాబాద్‌లో బట్టల వ్యాపారం నిర్వహిస్తున్నారు. వారి కుటుంబంలో ఈ ఘటన తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ విషాదకర సంఘటనపై స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ హరీష్ బాబు స్పందించారు. మృతుడి ఇంటికి వెళ్లి కుటుంబానికి సంతాపం తెలియజేశారు.

# స్థానిక ఎన్నికలకు కేబినేట్ ఆమోదం

**నెలాఖరులోగా లేదా జూలైలో స్థానిక ఎన్నికల నిర్వహణ**

**ఉద్యోగుల డిఎ తదితర డిమాండ్లపై సానుకూలత**

**ములుగులో పామాయిల్ ఫ్యాక్టరీకి 12 ఎకరాల భూమి**

**కేబినేట్‌లో పలు అంశాలపై సుదీర్ఘ చర్చలు**

**హైదరాబాద్,జూన్5(జై భీమ్ న్యూస్):**

స్థానిక సంస్థల ఎన్నికలు త్వరగానే నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నెలాఖరులోగా లేదా జూలైఓ ఎన్నికల నిర్వహణపై కసరత్తు చేసారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన గురువారం కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై మంత్రిమండలితో సీఎం రేవంత్‌రెడ్డి చర్చించారు. కేబినెట్‌లో ప్రధానంగా లోకల్ బాడీ ఎన్నికలపై కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈనెల చివరిలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. వర్షాకాలం నేపథ్యంలో జూన్, జూలైలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వాహణ సాధ్యాసాధ్యాలపై చర్చించారు. అలాగే కాళేశ్వరంపై 300 పేజీల ఎన్డీఎస్ఏ రిపోర్ట్, 150 పేజీల విజిలెన్స్ రిపోర్ట్‌పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌ని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఇచ్చారు. రిపోర్ట్‌పై మంత్రుల అభిప్రాయాలను సీఎం రేవంత్‌రెడ్డి తెలుసుకున్నారు. ఏపీలో పరిశ్రామికాభివృద్ధికి వివిధ జిల్లాల్లో ప్రభుత్వ భూములను బదిలీ చేస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. స్పెషల్ ఎక్సైజ్ సెస్ అమలు చేయాలని గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. విద్యాశాఖలో మరో డైరెక్టర్ నియామకం చేపట్టాలని మంత్రి మండలి నిర్ణయించింది. విద్యుత్ శాఖలో 300 పోస్టుల క్రియేషన్‌కు ఆమోదించింది. ఉద్యోగుల డిమాండ్లపై సుదీర్ఘంగా తెలంగాణ కేబినెట్ చర్చించింది. అధికారుల కమిటీ నివేదికపై మాట్లాడారు. ప్రభుత్వ ఉద్యోగుల డీఏ, ఆరోగ్య భద్రత సహా..పెండింగ్ బిల్లుల అంశాల్లో చేపట్టాల్సిన కార్యాచరణపై చర్చించారు. జహీరాబాద్ ఇండస్ట్రియల్ అథారిటీ- ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. మహిళా సంఘాలకు బీమా నిధుల విడుదలకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ములుగులో పామాయిల్ ఫ్యాక్టరీకి 12 ఎకరాల భూమిని కేటాయిస్తూ కేబినెట్ ఆమోదించింది. కొత్తగూడెం ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీకి రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. దివంగత మాజీ ప్రధానమంత్రి మన్మోహన్‌సింగ్ ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీగా నామకరణం చేశారు. ప్రస్తుత విద్యా సంవత్సరం నుంచి యూనివర్సిటీ- కార్యకలాపాలు ప్రారంభించనున్నారు. దేశంలోనే తొలి ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ కేరాఫ్‌గా కొత్తగూడెం నిలిచింది. ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీతో తెలంగాణ ఖ్యాతి పెరుగనుంది. ఈ సందర్భగా సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ- సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలకి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కృతజ్ఞతలు తెలిపారు.



# పాక్ ఉగ్రవాద చర్యలను అంతటా ఎండగట్టాం

**విదేశీ పృటన వివరాలను విదేశాంగ మంత్రికి సమర్పిస్తాం**

**తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు**

**న్యూఢిల్లీ,జూన్5(జై భీమ్ న్యూస్):**

ఆపరేషన్ సిందూర్ పరిణామాలు, పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న తీరును ఖతార్, సౌత్ ఆఫ్రికా, ఈజిప్ట్, ఐటోపియాలోని ప్రతినిధులకు వివరించామని తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు తెలిపారు. తాము నాలుగు దేశాలు వెళ్లామని లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. వారి నుంచి అపూర్వ స్పందన వచ్చిందని పేర్కొన్నారు. వివిధ దేశాల్లోని మాజీ ప్రధానమంత్రులు, డిప్యూటీ- స్పీకర్లను కలిసి వివరించామని తెలిపారు. తాము కలిసిన ప్రతి దగ్గర భారతదేశం ఎందుకు ఆపరేషన్ సిందూర్ నిర్వహించిందనే విషయం గురించి వివరించామని అన్నారు. సామాన్యులకు ఎలాంటి నష్టం జరగకుండా ఉగ్రవాదుల స్థావరాలను ఎలా టార్గెట్ చేశామనేది వివరించామని లావు శ్రీకృష్ణదేవరాయలు తెలిపారు. ప్రధానమంత్రి నరంద్రమోదీ, విదేశాంగ శాఖ మంత్రి జయశంకర్, కేంద్రమంత్రి కిరణ్ రిజుజు సూచనమేరకు 7 పార్లమెంట్ బృందాలతో కూడిన ఎంపీలందరం 35 దేశాల్లో పర్యటించామని శ్రీకృష్ణదేవరాయలు వెల్లడించారు. శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి జై శంకర్‌తో భేటీ అవుతామని తెలిపారు. విదేశీ పర్యటన అంశాలను వివరిస్తామని చెప్పారు. ఏ దేశానికి వెళ్లినా పాకిస్థాన్ టెర్రరిజాన్ని పెంచి పోషిస్తున్న అంశాన్ని చెబుతున్నారని లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. భారతదేశం ఎప్పుడూ శాంతిని మాత్రమే కోరుకుందని వివరించారు. ఉగ్రవాదుల స్థావరాలు ధ్వంసం చేశామని చెప్పుకొచ్చారు. పాకిస్థాన్ న్యూక్లియర్ పేరుతో బ్లాక్‌మెయిల్ చేసేలా ప్రయత్నం చేస్తే దానికి భయపడేదిలేదని తాము చెప్పామని అన్నారు. టెర్రరిజానికి వ్యతిరేకంగా ఆయా దేశాలు ముందుకెళ్లాలని సూచించామని చెప్పారు. టెర్రరిజాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్థాన్ తీరును ఎండగట్టామని లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. పాకిస్థాన్‌కు ప్రపంచ దేశాల నుంచి ఆర్థిక సహాయం అందకుండా చూడాలని కోరాం, వారిచ్చే నిధుల ద్వారా పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తోందని చెప్పుకొచ్చారు. విదేశాలకు వెళ్లే బృందాల్లో తప్పకుండా టీడీపీ తరపున వెళ్లాలని సూచించిన సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపారు. టెర్రరిజంపై భారత విధానం ఏంటో పలు దేశాల్లోని ప్రతినిధులకు వివరించామని లావు శ్రీకృష్ణదేవరాయలు పేర్కొన్నారు.

# హరితాంధ్రప్రదేశ్ లక్ష్యంగా వనమనోహత్సవం

**2.60 లక్షల మొక్కలు నాటాలన్న సంకల్పం**

**పర్యావరణ దినోత్సవం సందర్భంగా ర్యాలీలో కలెక్టర్**

**విజయవాడ,జూన్5(జై భీమ్ న్యూస్):**

హరితాంధ్రప్రదేశ్ లక్ష్యంలో భాగంగా జిల్లాలో ఈ ఏడాది వనమనోహత్సవం సందర్భంగా 2.60 లక్షల మొక్కలు నాటాలన్న సంకల్పంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని, పచ్చదనంతో కళకళలాడుతూ జిల్లాకు బ్రాండ్ ఇమేజ్‌ను తీసుకొచ్చేందుకు కృషిచేద్దామని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో నగరంలోని సత్యనారాయణపురంలో నిర్వహించిన అవగాహన ర్యాలీని గురువారం కలెక్టర్ లక్ష్మీశ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పచ్చదనంతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యపడుతుందన్నారు. మారుతున్న వాతావరణ మార్పులతో పాటు సంప్రదాయ ఇంధన వనరులను అవసరానికి మించి వినియోగిస్తుండటం వల్ల విపరీతమైన కాలుష్యం ఏర్పడి ఎన్నో అనర్థాలకు దారితీస్తోంద న్నారు. ముఖ్యంగా ప్రకృతి వైపరీత్యాలకు కారణం వాతావరణంలో సమతుల్యత దెబ్బతినడమేనన్నారు. ఇలాంటి పరిస్థితుల నుంచి దేశాన్ని రక్షించుకోవాలంటే మొక్కలు నాటి వాతావరణ కాలుష్యాన్ని అరికట్టడ మేనన్నారు. ప్రతిఒక్కరూ ఒక మొక్కను నాటి సంరక్షిస్తే చాలని.. దేశం పచ్చదనంతో విరాజిల్లుతుందన్నారు. జిల్లాలో ఈ ఏడాది వనమహోత్సవంలో 2 లక్షల 60 వేల మొక్కలను నాటాలని లక్ష్యంగా నిర్దేశిరచుకున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పరంగా చేపట్టే కార్యక్రమాలకు ప్రజల సహకారం ఎంతో అవసరమన్నారు. పట్టణాల్లో సాధ్యమైనంత మేరకు మొక్కలు నాటి సంరక్షించాల్సిన అవసరముందన్నారు. భూమిపైనే కాక భవనాలపై మిద్దెతోటలను పెంచినట్లయితే నగరాన్ని కాలుష్యం కోరలు నుంచి కాపాడు కోగలుగుతామన్నారు. మొక్కలు నాటి సంరక్షించేందుకు ముందుకు వచ్చే ప్రతిఒక్కరికీ అవసరమైన మొక్కలను అందించేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉంటుందన్నారు. ర్యాలీలో కాలుష్య నియంత్రణ మండలి ఈఈ పి.శ్రీనివాస్, జిల్లా పరిశ్రమల అధికారి బి.సాంబయ్య, సేఫ్ ఎన్విరాన్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వెలగపూడి వెంకటేశ్వరరావు, వన్ ఎర్త్‌వన్ లైఫ్ ప్రతినిధి ఏలూరి లీలా కుమారి, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, విద్యార్థినులు తదితరులు హాజరయ్యారు.

# సౌతాఫ్రికాలో రోడ్డు ప్రమాదం

**హైదరాబాద్ యువకుడు దుర్మరణం**

**హైదరాబాద్,జూన్5(జై భీమ్ న్యూస్):**

సౌతాఫ్రికాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో హైదరాబాద్ నగరానికి చెందిన ఓ యువకుడు దుర్మరణం పాలయ్యాడు. మారుతీ నగర్‌కు చెందిన లిఖిత్ గౌడ్ అనే యువకుడు సౌతాఫ్రికా వెళ్లాడు. అయితే అక్కడ జరిగిన రోడ్డు ప్రమాదంలో లిఖిత్‌గౌడ్ మృతి చెందాడు. వివరాల్లోక వెళితే.. కుటు-ంబానికి చేదోడు వాదోడుగా ఉండాలనే ఉద్దేశంతో బాలాపూర్ మండలం మీర్‌పేట్ కార్పొరేషన్ లోని మారుతీ నగర్‌కు చెందిన దుర్గాపతి ప్రమోద్‌గౌడ్ కుమారుడు లిఖిత్‌గౌడ్ (27) ఏడాదిన్నర క్రితం సౌతాఫ్రికాలోని బొత్స్వానాలోని స్పొట్ డ్రిల్లింగ్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో డైరెక్టర్‌గా ఉద్యోగంలో చేరాడు. అక్కడ తన మిత్రులతో కలిసి ఉంటున్నాడు. గత నెల 30న కంపెనీ పని నిమిత్తం సిబ్బందితో కలిసి కారులో వెళ్తుండగా వేగంగా దూసుకువచ్చిన భారీ వాహనం వారి కారును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో లిఖిత్ గౌడ్ అక్కడికక్కడే దుర్మరణం పాలయినట్టు- కుటుంబ సభ్యులు తెలిపారు. ప్రమాదం విషయం తెలియగానే లిఖిత్ కుటు-ంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. చెట్టంత కొడుకు ఇక లేడనే విషయాన్ని వారు జీర్ణించుకోలేక పోతున్నారు. కాగా లిఖిత్ మృతదేహానికి పోస్టుమార్టం కార్యక్రమాలు పూర్తి చేసి మీర్‌పేట్‌కు పంపించడానికి అక్కడి భారత హైకమిషన్ అధికారులు చర్యలు తీసుకుంటు-న్నారు

# నెల్లూరులో నలుగురికి కరోనా లక్షణాలు

**అనంతలో ఓ మహిళకు కరోనా పాజిటివ్**

**నెల్లూరు,జూన్5(జై భీమ్ న్యూస్):**

నెల్లూరులో కరోనా కలకలం సృష్టిస్తోంది. నలుగురికి కరోనా లక్షణాలు ఉన్నట్లు- జీజీహెచ్ సిబ్బంది గుర్తించారు. అనుమానితుల నమూనాలను వ్యాధి నిర్ధారణ కోసం ల్యాబ్ కి పంపినట్లు- వైద్యాధికారులు తెలిపారు. దీంతో చుట్టుపక్కల జనాలు భయాందోళనకు గురవుతున్నారు. తాజాగా అనంతపురం జిల్లాలో కరోనా కేసు నమోదయ్యింది. జిల్లాలో ఇది తొలి కేసు. అనంతపురంలోని పాతూరుకు చెందిన ఓ మహిళకు జ్వరం, జలుబు, దగ్గు లక్షణాలతో చికిత్స నిమిత్తం ఆస్పత్రిలో చేరగా.. అనుమానంతో కరోనా -టె-స్ట్ నిర్వహించారు. డాక్టర్లు అనుమానించినట్లే ఆమెకు కరోనా పాజిటివ్ గా నిర్ధారణ అయ్యింది. హోం ఐసోలేషన్‌లో ఉంటానని వైద్యులకు మహిళ చెప్పినట్లు- తెలుస్తోంది. ఇక జిల్లాలో కొవిడ్ కేసు నమోదు అవడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులు హెచ్చరించారు. మరోవైపు.. దేశంలో కరోనా మహమ్మారి విజృంభిస్తోంది.. రోజరోజుకు కరోనా కేసులు పెరుగుతున్నాయి. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 4 వేల 866 యాక్టివ్ కేసులు ఉన్నట్లు- సమాచారం. గత 24 గంటల్లో ఒక వెయ్యి 238 కొత్త కేసులు నమోదైనట్లు- వెల్లడించింది ఆరోగ్య శాఖ. ఇదిలా ఉండగా ఏపీలో కూడా కరోనా కేసులు రోజురోజుకు పెరుగుతున్నాయి.

# 6 నుంచి మెగా డిఎస్సీ సిబిటి టెస్ట్

**విజయవాడ,జూన్5(జై భీమ్ న్యూస్):**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మెగా డీఎస్సీ - కంప్యూటర్ బేస్ట్ టెస్ట్ (సీబీటీ)ను ఈ నెల 6 నుంచి 30వ తేదీ వరకు నిర్వహించనుందని.. జిల్లాలో డీఎస్సీ పరీక్షలను విజయవంతంగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు- చేశామని, వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశించారు. మెగా డీఎస్సీ పరీక్షల నిర్వహణపై కలెక్టర్ లక్ష్మీశ గురువారం పాఠశాల విద్య, రెవెన్యూ, పోలీస్, విద్యుత్, వైద్య ఆరోగ్యం తదితర శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, ఏర్పాట్లపై సమీక్షించారు. ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా ఆహ్లాదకర వాతావరణంలో అభ్యర్థులు పరీక్షలు రాసేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై దిశానిర్దేశం చేశారు. ఎన్‌టీఆర్ జిల్లాకు తెలంగాణలో ఒక కేంద్రంతో పాటు- మొత్తం 11 కేంద్రాలను కేటాయించడం జరిగిందన్నారు. పరీక్షలు ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 గంటల నుంచి 5 గంటల వరకు జరుగుతాయన్నారు. సెషన్ - 1కు 16,964 మంది, సెషన్ - 2కు 15,287 మంది అభ్యర్థులను కేటాయించినట్లు- వివరించారు. మూడు ఫ్లయింగ్ స్క్వాడ్లను 10 మంది ప్రత్యేక అధికారులను నియమించినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాలవద్ద పటిష్టబందోబస్తు ఏర్పాటు చేయాలని, 144 సెక్షన్ అమలుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అన్ని పరీక్షా కేంద్రాలవద్ద వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, తాగునీటికి ఇబ్బంది లేకుండా చూడాలని, నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. అభ్యర్థుల సౌకర్యార్థం వివిధ మార్గాల్లో ప్రత్యేకంగా బస్సులు నడపాలని ప్రజా రవాణా శాఖ అధికారులకు సూచించారు. హాల్‌టికెట్‌లో ఏవైనా తప్పులు ఉంటే ధ్రువీకరణ పత్రాల ఆధారంగా కేంద్రాల వద్ద సరిదిద్ది పరీక్షలకు హాజరయ్యేలా చూడాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. అభ్యర్థులు సందేహాల నివృత్తికి, సహాయానికి కంట్రోల్ రూమ్ నంబర్ల (79814 56441, 94405 06411)లో సంప్రదించవచ్చన్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE సమస్యలపై సమరంగా Jai Bheem TV సామాన్యుడి ఆయుధంగా

# అనుష్కను చూస్తూ కిందపడ్డ వాహనదారులు

## వేదం పోస్టర్‌పై నెట్టింట వైరల్

టాలీవుడ్ గోల్డెన్ లెగ్ అనుష్క గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే అవుతుంది. మామూలుగా ఒక హీరోయిన్ కెరీర్ మహా అయితే పదేళ్లు ఉంటుంది. గట్టిగా నిలుపుకుంటే మరో 5 ఏళ్లు వేసుకున్న 15 ఏళ్లు. కానీ.. అనుష్క మాత్రం దాదాపు రెండు దశాబ్దాలుగా ఇండస్ట్రీలో ఉంది. ఉండటమే కాదు.. ఇప్పటికీ అంతే క్రేజ్.సరిగ్గా 2005లో 'సూపర్' సినిమాతో ఇండస్ట్రీలోకి ఎంట్రీ- ఇచ్చి.. ఫస్ట్ సినిమాతోనే మంచి గుర్తింపు సంపాదించుకుంది. ఆ తర్వాత మళ్లీ అనుష్క వెనక్కి తిరిగి చూసుకోలేదు. బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో హిట్ల మీద హిట్లు- కొడుతూ తిరుగులేని క్రేజ్ సంపాదించుకుంది. అయితే కెరీర్ పీక్స్‌లో ఉండగా పాత్రల విషయంలో హీరోయిన్ లు చాలా జాగ్రత్తలు తీసుకుంటారు. కానీ అనుష్క తన కెరీర్‌లో కొన్ని రిస్క్ పాత్రలు కూడా చేసింది. అందులో ఆమె 'వేదం' చిత్రంలో చేసిన వేశ్య పాత్ర ఒకటి. దర్శకుడు క్రిష్ జాగర్లమూడి తెరకెక్కించిన ఈ సినిమా రిలీజ్ అయి 15 ఏళ్లు పూర్తి చేసుకుంది. దీంతో రీసెంట్ ఈ మూవీ రిలీజ్ టైం లో జరిగిన సంఘటన ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. అయితే వేదం సినిమా ప్రమోషన్ కోసం అనుష్క పసుపు చీర కట్టుకొని వెనక్కి తిరిగి చూస్తున్న స్టిల్స్ తెగ వాడేశారు. పలు చోట్ల హోర్డింగ్ కూడా పెట్టారు. అయితే పంజాగుట్ట సర్కిల్ లో కూడా అనుష్క వెనక్కి తిరిగి చూస్తున్న ఫోటోని చాలా పెద్దగా పెట్టారట. అయితే అనుష్కని చూస్తూ వాహనదారులు యాక్సిడెంట్ల బారిన పడడం అప్పట్లో చర్చనీయాంశం అయింది. దాదాపు 40 మైనర్ యాక్సిడెంట్స్ జరగడంతో పోలీసులు ఏఐఃఈ అధికారులతో కలిసి అనుష్క హోర్డింగ్ ని తొలగించారట. ప్రజంట్ ఈ న్యూస్ తెగ వైరల్ అవుతుంది.





# రామోజీ ఫిలిం సిటీలో అగ్రతారల సందడి

## ఆన్టీఆర్, ప్రభాస్ మూవీల చిత్రీకరణ

రామోజీ ఫిల్మ్ సిటీలో సినిమాల చిత్రీకరణ హంగామా మళ్లీ మొదలయ్యింది. ప్రస్తుతం ప్రభాస్, ఎన్టీఆర్‌లు ఆర్‌ఎఫ్‌సీలో షూటింగ్‌లతో బిజీబిజీగా గడుపుతున్నారు. భారీ అంచనాలున్న పాన్ ఇండియా ప్రాజెక్టుల్లో ఎన్టీఆర్ ప్రశాంత్ నీల్ చిత్రం ముందు వరుసలో ఉంటుంది. మైత్రీ మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఇటీవలే ఈ సినిమా చిత్రీకరణ అధికారికంగా మొదలైంది. ప్రస్తుతం రామోజీ ఫిల్మ్ సిటీలో ఈ సినిమా చిత్రీకరణ జరుగుతోంది. ఇందులో భాగంగానే ఎన్టీఆర్‌తో పాటు- 2000 మంది జూనియర్ ఆర్టిస్టులతో ఈ చిత్రానికి సంబంధించిన కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. పీరియాడిక్ మాస్ యాక్షన్ కథతో రూపొందుతున్న ఈ సినిమాకి 'డ్రాగన్' అనే పేరు పరిశీలనలో ఉంది. ఇందులో ఎన్టీఆర్ సరసన రుక్మిణీ వసంత్ నటిస్తున్నట్లు- సమాచారం. కల్యాణ్‌రామ్ నందమూరి, నవీన్ ఎర్నేని, రవిశంకర్ యలమంచిలి, హరికృష్ణ కొసరాజు నిర్మిస్తున్న ఈ చిత్రం 2026 జూన్ 25న ప్రేక్షకుల ముందుకు రానుంది. 'సలార్', 'కల్కి2898ఏడీ' చిత్రాలతో వరుస విజయాలందుకొని జోరు మీదున్నారు అగ్రకథానాయకుడు ప్రభాస్. ప్రస్తుతం ఆయన తన తదుపరి సినిమాల చిత్రీకరణల్ని పరుగులు పెట్టిస్తున్నారు. ప్రభాస్ ప్రధాన పాత్రలో హను రాఘవపూడి తెరకెక్కిస్తున్న చిత్రం 'ఫౌజీ' (వర్కింగ్ -టైటిల్). 1940ల కాలం నాటి కథతో వార్ డ్రామాగా మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తోంది. ఈ చిత్రంతోనే ఇమాన్వి కథానాయికగా పరిచయం అవుతోంది. తాజాగా ఈ సినిమాలోని కొన్ని కీలక సన్నివేశాలను ఆర్‌ఎఫ్‌సీలో తెరకెక్కిస్తున్నారు. ఇందులో భాగంగా ప్రభాస్‌పై టింబర్ డిపో నేపథ్యంలో సాగే సన్నివేశాలను తీర్చిదిద్దుతున్నారు. చారిత్రక అంశాలతో ముడిపడిన ఈ సినిమాలో మిథున్ చక్రవర్తి, జయసుధ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.



# పళని మురుగన్‌ను దర్శించుకున్న సూర్య

కోలీవుడ్ స్టార్ నటుడు సూర్య పళని మురుగన్ ఆలయాన్ని దర్శించుకున్నాడు. గురువారం ఉదయం పళనికి వెళ్లిన సూర్య, దర్శకుడు వెంకీ అట్లూరి, నిర్మాత నాగవంశీ మురుగన్‌ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకముందు సూర్య రాకతో ఆలయ అధికారులు ఆయనకు ఘనస్వాగతం పలికి దర్శనానంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు. కాగా ఇందుకు సంబంధించిన ఫొటోలు వైరల్‌గా మారాయి. రెట్రో సినిమా తర్వాత సూర్య తన తదుపరి చిత్రం వెంకీ అట్లూరితో చేస్తున్న విషయం తెలిసిందే. 'సూర్య 46 అంటూ రాబోతున్న ఈ ప్రాజెక్ట్ త్వరలోనే షూటింగ్ ప్రారంభించనుంది. ఈ సందర్భంగానే సూర్య స్వామివారి ఆశీస్సులు తీసుకోవడానికి ఆలయాన్ని సందర్శించినట్లు తెలుస్తోంది. ఆలయానికి వచ్చిన సూర్య క్లీన్ షేవ్‌లో కనిపించడంతో ఆయన లుక్ వైరల్‌గా మారింది. సూర్య 46 షూటింగ్ జూన్ 9న స్టార్ట్ కాబోతున్నట్లు- సమాచారం. ఈ చిత్రంలో సూర్య సరసన మమితా బైజు కథానాయికగా నటిస్తున్నారు. అంతేకాకుండా, రవీనా టాండన్ మరియు రాధిక కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ చిత్రానికి జీవీ ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నారు.

# రొటీన్ గ్యాంగ్‌స్టర్ మూవీ థగ్‌లైఫ్

## మణిరత్నం లెవల్‌ను అందుకోలేక పోయిన కథ

కమల్ హాసన్ హీరోగా మణిరత్నం దర్శకత్వంలో వచ్చిన నాయకన్ సినిమా దాదాపు 38 ఏళ్ల క్రితం విడుదలై సూపర్ హిట్ అయింది. ఇప్పుడు వీరిద్దరూ కలిసి థగ్ లైఫ్ అనే సినిమాను రూపొందించారు. త్రిష, అభిరామి హీరోయిన్‌లుగా, శింబు, జోజూ జార్జ్ వంటి వారు ఇతర కీలక పాత్రల్లో నటించిన ఈ సినిమాను స్వయంగా కమల్ హాసన్ తన రాజ్‌కమల్ ఫిల్మ్స్ బ్యానర్‌పై అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించారు. తెలుగులో ఈ సినిమాను నితిన్ తండ్రి సుధాకర్ రెడ్డి విడుదల చేశారు. నాయకన్ కంటే ఇది ఉత్తమ సినిమా అని కమల్ హాసన్ పేర్కొనడంతో అందరి దృష్టి ఈ సినిమాపై పడింది. తన అన్న మాణిక్యం (నాజర్)తో కలిసి రంగరాయ శక్తి రాజు (కమల్ హాసన్) ఢిల్లీలో గ్యాంగ్‌స్టర్‌గా ఒక గ్యాంగ్‌ను నడుపుతూ ఉంటాడు. సదానంద్ (మహేష్ మంజ్రేకర్) గ్యాంగ్‌తో గ్యాంగ్ వార్ నడుస్తూ ఉంటుంది. ఇలాంటి ఒక సందర్భంలో సదానంద్, శక్తి రాజు గ్యాంగ్‌ను పట్టించే ప్రయత్నం చేస్తాడు. అయితే, శక్తి రాజు ఒక చిన్నారిని (శింబు) కవచంగా ఉపయోగించి తప్పించుకుంటాడు. ఆ రోజు నుంచి ఆ చిన్నారి అమర్‌ను సొంత కొడుకులా పెంచుతాడు. అయితే, ఒకసారి జరిగిన దాడిలో శక్తి రాజు అమర్‌పై అనుమానం వ్యక్తం చేస్తాడు. అదే సమయంలో, తన తండ్రిని చంపింది శక్తి రాజేనని తెలుసుకున్న అమర్, శక్తి రాజును ఒక లోయలోకి తోసేస్తాడు. చనిపోయాడు అనుకుని తిరిగి వచ్చి అతని సామ్రాజ్యం అంతటినీ తన కంట్రోల్లోకి తెచ్చుకుంటాడు. రెండేళ్ల తర్వాత తిరిగి వచ్చిన శక్తి రాజు మళ్ళీ తిరిగి తన సామ్రాజ్యాన్ని దక్కించుకున్నాడా? తన భార్య లక్ష్మి (అభిరామి), కూతురు మంగా? ఏమయ్యారు? చిన్నప్పుడే తప్పిపోయిన అమర్, చంద్ర మళ్లీ కలిసారా? చివరికి ఏం జరిగింది? అనేది బిగ్ స్క్రీన్ కథ. నిజానికి ఇలాంటి కథలు మనం గతంలో ఎన్నో సినిమాలలో చూశాం. ఇందులో కూడా అలాంటి గ్యాంగ్‌స్టర్ డ్రామాతోనే కథను నడిపించే ప్రయత్నం చేశాడు దర్శకుడు మణిరత్నం. ఒక గ్యాంగ్‌స్టర్, ఒక చిన్న కుర్రాడి కారణంగా ప్రాణాలు కాపాడుకుని, అతన్ని తనతో పాటు పెంచుకుంటూ ఉంటాడు. కొన్నాళ్లకు చాకులా తయారైన ఆ కుర్రాడు, గ్యాంగ్‌స్టర్ మీద తిరగబడతాడు. చివరికి వారిద్దరిలో ఎవరు మిగిలారు అనే లైన్‌తో ఇప్పటికే మనం ఎన్నో సినిమాలు చూశాం. ఈ సినిమాను కూడా దాదాపు అదే లైన్‌తో రాసుకున్నాడు మణిరత్నం. దానికి కాస్త ఫ్యామిలీ ఎమోషన్స్ టచ్ ఇచ్చే ప్రయత్నం చేశాడు. నిజానికి ఈ ఫ్యామిలీ ఎమోషన్స్ కూడా గ్యాంగ్‌స్టర్ డ్రామాలో సరిగ్గా మిక్స్ అవ్వకపోవడంతో, ఇది ఒక సంపూర్ణమైన మణిరత్నం సినిమా ఫీలింగ్ కలగదు. ప్రేక్షకులందరూ చాలా హైప్‌తో సినిమా థియేటర్‌కు వస్తే, అది ప్రేక్షకులను పూర్తిగా కనెక్ట్ చేయలేకపోయింది. నిజానికి కమల్ హాసన్ లాంటి హీరోలు ఇలాంటి కథలు ఒప్పుకోవడం కాస్త ఇబ్బందికర అంశం. ఎందుకంటే, ఒకపక్క ఫ్యామిలీ మ్యాన్‌గా ఉంటూనే, మరోపక్క ఒక అఫైర్ నడుపుతూ ప్రేమాయణం సాగించేలాంటి పాత్రలో కమల్ హాసన్ కనిపించాడు. తెలుగులో వచ్చిన ఎన్నో గ్యాంగ్ స్టార్ డ్రామా సినిమాలు దాదాపు ఇదే లైన్లో సాగుతూ ఉంటాయి. కొత్తదనం ఆశించి ఈ సినిమాకి వెళితే మాత్రం ప్రేక్షకుడు నిరాశ చెందక తప్పదు. నటనలో ఆయన లోకనాయకుడనే మాటకు నిజమైన నిదర్శనంగా ఈ సినిమా నిలుస్తుంది. త్రిష స్క్రీన్ మీద కనిపించిన ప్రతిసారీ చూపు తిప్పుకోకుండా చేసింది. అభిరామి నటన ఎమోషనల్‌గా బాగా వర్కౌట్ అయింది. ఇక జోజూ జార్జ్, నాజర్ సహా మిగతా పాత్రధారులు అందరూ తమ పాత్రల పరిధి మేరకు నటించారు.

